ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 27, జూలై 2023 | 16 పేజీలు

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలి

- మాదక ద్రవ్యాల మూలాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి
- జిల్లా స్థాయి నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం, ప్రభాతవార్త : మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం, సరఫరా నియంత్రించేందుకు జిల్లా స్థాయి నార్కోటిక్స్ కో ఆర్డినేటేషన్ కమిటీ సమావేశం

2వ పేజీలో...

# ఉగ్ర గోదావరి

- రెండవ ప్రమాద హెచ్చరిక జారీ
- దంచికొడుతున్న వానలు ..
- ఉప్పొంగుతున్న వాగులు, వంకలు
- జలదిగ్బంధంలో ప్రధాన రహదారులు
- స్థంభించిన ప్రజా రవాణా
- గోదావరి నది తీరం వెమ్మట నిషేధ ఆజ్ఞలు
- ప్రజలు అత్యవసర సమయాల్లో తప్ప ఇంటి నుండి బయటకు రావద్దంటున్న అధికారులు
- భయం గుప్పిట్లో ఏజెన్సీ ప్రజలు
- ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్న తాలిపేరు, కిన్నెరసాని
- అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం
- లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు
- తప్పనిప్రాణనష్టం

వివరాలు 2 లో..

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం వద్ద గోదావరి నది బుధవారం రాత్రి 11:45 గంటలకు ఉగ్రరూపం దాల్చి మరొకసారి మొదటి ప్రమాద హెచ్చరికను అధిగమించి రెండవ ప్రమాద హెచ్చరిక (48.80 అడుగుల) దాటి ప్రవహిస్తుంది. గత 10 రోజుల నుండి గోదావరి దోబూచులాడుతూ మంగళవారం నాడు 35.8 అడుగులకు చేరుకుంది. గోదావరి తగ్గుముఖం పట్టడంతో భద్రాద్రి డివిజన్ వ్యాప్తంగా ప్రజలందరూ ఊపిరిపీల్చుకున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు రాష్ట్రం మొత్తం అతలాకుతలం అవుతున్న సంగతి విధితమే. భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా గోదావరి బేసిన్‌లో ఉన్న ఉపనదులపై మంగళవారం నుండి ఎడతెరుపు లేకుండా







## రెడ్ అలర్ట్

- గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ
- రెండు రోజులు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి
- అత్యవసరం అయితే తప్ప గడప దాటొద్దు
- అధికారులమంతా అందుబాటులో ఉంటాం
- అత్యవసరమైతే వాట్సాప్ నెంబర్ 8712682128 వినియోచుకోండి
- లోతట్టు ప్రాంత ప్రజలకు కలెక్టర్, ఎస్పీ విజ్ఞప్తి

గోదావరి ఉధృతి దృష్ట్యా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అల, ఎస్పి డాక్టర్ వినీత్ లు బుధవారం రాత్రి అత్యవసర విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎగువన ఉన్న జలాశయాల గేట్లన్నీ ఎత్తుతున్నందున గోదావరి ఉదృతితో పాటు వాగులు వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉన్న దృష్ట్యా ప్రజలెవరూ అత్యవసరం అయితే తప్ప గడప దాటవద్దని సూచించారు. అత్యవసరవారుమైన100 నెంబర్ కు డయల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా రెస్క్యూ టీముల సేవలు అవసరమైతే 8712682128 వాట్సాప్ నెంబర్ కు లొకేషన్ పంపించాలని కోరారు.

## ముంపు ప్రాంత ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలి

**రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

భద్రాచలం ప్రభాతవార్త: భద్రాచలం వద్ద గోదావరి బుధవారం 7 గంటలకు 46.70 అడుగులకు చేరిన నేపథ్యంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను ఫోన్ ద్వారా ప్రస్తుత పరిస్థితుల వివరాలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకున్నారు. ఎగువ నుండి గోదావరికి భారీగా నీరు పోటెత్తడంతో



## అప్రమత్తంగా ఉన్నాం..

- పరిస్థితి పూర్తిగా ఆదుపులోనే ఉంది, ప్రజలు ఆందోళన చెందవద్దు
- అధికారులందరూ కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలి
- క్షేత్రస్థాయిలో పర్యటించి పక్కాగా వాస్తవ పరిస్థితిని అంచనా వేయాలని అధికారులకు మంత్రి పువ్వాడ ఆదేశాలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త : గత నాలుగైదు రోజుల నుండి ఏకధాటిగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం యావత్తు అప్రమత్తంగా ఉందని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్నందున ప్రజలు ఎలాంటి ఆందోళనకు లోనుకావద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సూచించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేశామని, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అందరూ తమ తమ కార్య స్థానాల్లోనే అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి పువ్వాడ ఆదేశించారు. ప్రస్తుత సమయంలో

2వ పేజీలో...

## నన్ను ఎమ్మెల్యేగా కోర్టు పరిగణించింది : జలగం



కొత్తగూడెం, ప్రభాతవార్త: వనమా వెంకటేశ్వరరావుపై 2019లో హైకోర్టులో పిటీషన్ వేశానని, వాదనలు విన్న కోర్టు తీర్పు ఇచ్చిందని, నన్ను ఎమ్మెల్యేగా కోర్టు పరిగణించిందని జలగం వెంకటరావు అన్నారు. వనమా వెంకటేశ్వరరావును డిస్ క్వాలిఫై చేసిందని, నాది నైతిక విజయం అంటూ ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. తీర్పును అమలు చేయాలని సెక్రటరీని కలిశానని, స్పీకర్‌తో ఫోన్‌లో మాట్లాడానని, 2018 ఎన్నికల్లో అనేక కుతంత్రాలు అన్ని చూశామని, బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ వచ్చానని, కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానని, కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానని, చీఫ్ ఎలక్షన్ కమీషనర్‌ని కలుసానతనని, ఎమ్మెల్యేగా మూడు నెలల్లో కొత్తగూడెంకు ఏం చేయాలో నాకు ఎజెండా ఉందని అన్నారు.

# ఉగ్రరూపం దాల్చిన గోదావరి

మొదటి పేజీ తరువాయి

భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టులు, ఉపనదులు, వాగులు, వంకలు, చెరువులను తలపిస్తే నిండుకుండల్లా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వీటితో గోదావరి నది పరివాహక ప్రాంతం ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షపు నీరు మొత్తం గోదావరిలోకి చేరుకుని భద్రాచలం మీదుగా ప్రవహిస్తుంది. దీనితో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తూ అత్యంత వేగవంతంగా బుధవారం మధ్యాహ్నాం 3 గంటలకు మొదటి ప్రమాద (43) హెచ్చరికను అధిగమించింది. దీంతో ఒక్కసారిగా జిల్లా యంత్రాంగం, గోదావరి వరదల ప్రత్యేక అధికారులు హుటాహుటిన హోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో ఇటు గోదావరి పరివాహక ప్రాంతంలోను, అటు తాలిపేరు ప్రాజెక్టు వెమ్మటి పర్యటించింది. ప్రజలకు తగు సూచనలు చేస్తున్నారు. అధికారులు ఎన్ని సూచనలు చేసినప్పటికి ఊహించని రీతిలో ప్రాణనష్టం జరిగింది. ములుగు జిల్లాలో వెంకటాపురం మండలంలో ఒక వ్యక్తి మృత్యువాత పడగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో ఓ మహిళ నీటి ప్రవాహంలో గల్లంతైన సంఘటన చోటుచేసుకుంది.

### -రెండవ ప్రమాద హెచ్చరిక జారీ

రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ఉప్పొంగిన వాగులు, వంకలు నుండి లక్షలాది క్యూసెక్కుల నీరు నేరుగా గోదావరి నదిలోనికి చేరి బుధవారం మధ్యాహ్నాం 3 గంటలకు 44.4 అడుగుల ఎత్తులో 9,92,794 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. దీంతో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా మొదటి ప్రమాద హెచ్చరిక ఉత్తర్వులను జారీ చేసింది. ఈ ఉధృతి మరింత పెరిగి రెండవ ప్రమాద హెచ్చరిక అయిన 48 అడుగులు దాటి ప్రవహిస్తుంది. రాత్రి 10 గంటలకు గోదావరి 48 అడుగుల ఎత్తులో 11,28,400 క్యూసెక్కుల నీటి ప్రవాహంతో ప్రవహిస్తుంది. గత వారం రోజుల నుండి గోదావరి హెచ్చుతగ్గులతో ఉధృతంగా ప్రవహిస్తూనే ఉన్నది. కానీ బుధవారం ఈ వారం రోజులు నమోదైన వరద కన్నా ఎక్కువ ఉధృతితో మరింత పెరిగే అవకాశం ఉండడం వలన అధికారులు లోతట్టు ప్రాంత ప్రజలను ఇండ్లు ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.

### -దంచికొడుతున్న వానలు ..

భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లుగా ఏకదాటిగా మంగళవారం నుండి కుండపోత వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. బుధవారం రాత్రి 8 గంటలకు కరకగూడెంలో అత్యధికంగా 227.8 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా దమ్మపేట మండలం మల్కారంలో 0.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గోదావరి ఎగువ ప్రాంతాలైన మణుగూరు 110.3 పినపాక 140.3, భద్రాచలం 98.0, దుమ్ముగూడెం 89.8, అశ్వాపురం 56.5, బూర్గంపహాడ్ 73.5, చర్ల 144.3, సుజాతనగర్ 138.5,కొత్తగూడెం 134.0 వర్షపాతం నమోదు కాగా ... ఈ కుంభ వృష్టి వర్షాలకు చెరువులన్ని నిండిపోయి ప్రమాద స్థాయికి చేరుకున్నాయి. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న వాగులన్ని ఉధృతంగా ప్రవహిస్తూ గోదావరిని తలపిస్తున్నాయి. గోదావరి ఉప నది అయిన తాలిపేరు ప్రాజెక్టుకు భారీ స్థాయిలో వరద నీరు చేరుతుండడంతో 25 గేట్లను ఎత్తి దాదాపు 2 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరిలోనికి విడిచిపెట్టారు. దీనితో భద్రాచలం - చర్ల రహదారిపైకి వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా పోలవరం ముంపు మండలాలు శబరి నది పొంగడంతో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గోదావరి నది ఉధృతిని దృష్టిలో పెట్టుకుని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ కుండపోత వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నది పరివాహక ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలు ఎవరూ గోదావరి పరివాహక ప్రాంతానికి రావద్దని, జాలర్లు చేపల వేటకు వెళ్ళవద్దని పలు సూచనలు చేస్తూ పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. అత్యవసర సమయాల్లో తప్ప ప్రజలు ఎవ్వరూ ఇండ్లు విడిచి బయటకు రావద్దని, వర్షాలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోసుకున్నా తక్షణమే పోలీసు యంత్రాంగానికి సమాచారం అందిస్తే వారే దగ్గరుండి పునరావాస కేంద్రాలకు తరలిస్తామని తెలియజేశారు. ఇంతటి భారీ వర్షాలకు అనేక కాలనీలలో ఇండ్లలోకి వర్షపు నీరు చేరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా క్రిమికీటకాలు ఇండ్లలోకి ప్రవేశించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### -భయం గుప్పిట్లో ఏజెన్సీ ప్రజలు

ఒక పక్కన ఉగ్రరూపం దాల్చిన గోదావరి వరదలు మరోపక్క ఆకాశానికి చిల్లుపడినట్లు ఎడతెరిపి లేని భారీ వర్షాలతో ఏజెన్సీ ప్రాంతం మొత్తం అతలాకుతలంగా మారింది. ఎప్పుడు ఏ సంఘటన జరుగుతుందో .. ఏం వార్త వినాల్సి వస్తుందో అనే ఆందోళనతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయం భయంగా బతుకుతున్నారు. గత సంవత్సరం వరదల్లో భద్రాచలం డివిజన్‌తో పాటు అత్యంత దారుణంగా నష్టం చవిచూసిన ముంపు మండలాల ప్రజలు ఇప్పటికే పదుల సంఖ్యలో గ్రామాలను ఖాళీ చేసి మైదాన ప్రాంతంలోని పాల్వంచ, కొత్తగూడెం, బూర్గంపహాడ్ మండలంలోని లక్ష్మీపురం, సారపాక వంటి గ్రామాలకు తరలి వెళ్ళారు. మరికొంతమంది వరదల్లో సర్వం కోల్పోవల్సి వస్తుందని భద్రాచలం వంటి ప్రాంతాలకు తరలి వచ్చి అద్దె గృహాలలో నివసిస్తున్నారు. రాష్ట్ర విభజనలో ఆంధ్రలో విలీనం చేయబడిన విలీనమండలాలైన కూనవరం, వి.ఆర్.పురం చింతూరు మండలాలను అటు శబరి నది, ఇటు గోదావరి ఉగ్రరూపం దాల్చి భయభ్రాంతులకు గురిచేస్తుండగా దట్టమైన అటవీ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాలకు వాగులు ఉప్పొంగి రోడ్లను జలదిగ్బందం చేస్తూ ప్రజలను కంటి మీద కులుకులేకుండా చేస్తున్నాయి. అదేవిధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న గుండాల, కరకగూడెం, పినపాక, ఇల్లందు, చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు వంటి మండలాలలో సైతం భారీ వర్షాలకు వాగులు ఉప్పొంగి భయం గుప్పిట్లో ప్రజలు జీవిస్తున్నారు.

### -అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం

గోదావరి ఉప్పొంగడంతో అప్రమత్తమైన జిల్లా అధికారులు భద్రాచలంలో క్షేత్రస్థాయిలో విస్తా కాంప్లెక్స్, రెడ్డి సత్రం ఏరియాలలో పర్యటించి పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చేరుతున్న మురుగునీటికి గోదావరిలోకి డంప్ చేసే ప్రక్రియను వేగవంతం చేశారు. వరదల సహాయక చర్యల ప్రత్యేకాధికారి అనుదీప్ దురిశెట్టి బుధవారం చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తాలిపేరు ప్రాజెక్టు వలన వరద నీరు గోదావరిలో భారీగా చేరుతుందున 2లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు రావాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న ప్రజలు సాధారణ స్థాయి పరిస్థితులకు చేరే వరకు ఇక్కడే ఉండాలని సూచించారు. మండల స్థాయి అధికారులు పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న ప్రజలకు నాణ్యమైన భోజనం, మంచినీటి వసతి కల్పిస్తూ ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏదైనా అత్యవసర సేవల కొరకు కంట్రోల్‌రూంకు ఫోన్ చేసి సంప్రదించాలని తెలియజేశారు. గోదావరి వరద ఉధృతి వేగంగా పెరగడంతో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా వరద సహాయక ప్రత్యేక అధికారులను అప్రమత్తం చేసి ప్రజలకు తగు సూచనలు చేస్తూ అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాల్లో బయటకు రాకుండా చూడాలని ఆదేశించారు. గోదావరి వరద ఏ స్థాయికి పెరిగిన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అవసరం అయితే ప్రమాద ప్రదేశాలలో భారీకేడ్లను ఏర్పాటు చేసి ప్రజలు అటువైపు వెళ్ళకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు అదికారులకు సూచించారు.

### -వేరువేరు చోట్ల వరదల్లో కొట్టుకుపోయి ఇద్దరు వ్యక్తులు గల్లంతు

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో పాములేరు వాగు పొంగి ప్రవహించడంతో చాపరాళ్ళపల్లి గ్రామం నుండి కుమ్మరపాడు గ్రామంకు వెళ్ళే రహదారిపై వరద నీరు భారీ స్థాయిలో ప్రవాహించింది. ఇట్టి నీటిప్రవాహాన్ని లెక్కచేయకుండా .. అధికారుల సూచనలను పట్టించుకోకుండా నీటి ప్రవాహంలో ఒకరినొకరు తోడుగా పట్టుకుని దాటుటకు ప్రయత్నించారు. ఈ వరద ప్రవాహంలో ఇద్దరు మహిళలు గల్లంతు అయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పామిలేరువాగుల వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన ఇద్దరు మహిళలు తల్లికూతుర్లని, కుమార్తె కుర్సం జ్యోతిని స్థానికులు కాపాడి ఒడ్డుకు తీసుకువచ్చారు. కానీ తల్లి కుంజా సీతమ్మ (45) వరద ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు స్థానికులు తెలిపారు.అధికారులు ఆమె కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిన ఎటువంటి ఆచూకీ తెలియలేదని అదికారులు తెలియజేశారు. మరొక సంఘటనలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం బోధపురం పంచాయతీలో గల సీతాపురం గ్రామానికి చెందిన బొగ్గులబండి (70) అనే వ్యక్తి చేపలవేట కోసం మంగళవారం పెద్దవాగు వద్దకు వెళ్ళాడు. గాలాలతో వాగులో దిగి చేపలు వేటాడేందుకు ప్రయత్నిస్తుండగా వాగు ఉధృతి ఒక్కసారిగా పెరగడంతో ప్రవహానికి కొట్టుకుపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, గ్రామస్తులు వాగు వెమ్మట మంగళవారం రాత్రి వరకు గాలించినా ఆచూకీ తెలియలేదు. తిరిగి బుధవారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టడంతో మృతదేహం లభ్యమైనదని పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు అదికారులు తెలియజేశారు. చేపలవేటకు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## ముంపు ప్రాంత ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలి

జిల్లా వ్యాప్తంగా ముంపుకు గురయ్యే పరివాహక ప్రాంత ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పునరావాస ప్రాంతాల్లో నిర్వాసితులకు భోజనం, త్రాగునీరు, విద్యుత్, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ముంపు ప్రమాదం ఉన్న వారిని తక్షణమే గుర్తించి వారందరిని పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. వరద ఉధృతి దృష్ట్యా ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని, అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సేవల కోసం ప్రజలు కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేయాలని, ప్రజలు ఇళ్ల నుండి బయటకి రావొద్దని సూచించారు. ప్రజలు ఆయా గ్రామాల్లో పొంగిపొర్లుతున్న వాగులు దాటకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట పరచాలని, రహదారులపైకి నీరు చేరిన ప్రాంతాల్లో ప్రజలు రవాణా చేయడానికి అవకాశం లేకుండా బారికేడింగ్, ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలి....

మొదటి పేజీ తరువాయి

మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మాదక ద్రవ్యాల సరఫరా మూలలకు సంబంధించిన అన్ని అనుసంధానాలను గుర్తించి కట్టడి చేయడం వల్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలవుతుందని అన్నారు. ఇందుకు అధికారుల సమిష్టి కృషి స్దానిక ప్రజల మద్య సమన్వయం ఉండాలని ఆయన అన్నారు. జిల్లా స్దాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా మాదక ద్రవ్యాల రవాణాపై స్పష్టమైన సమాచారం అందుతుందన్నారు. దీనిని ఆదారంగా సమస్య పరిష్కారానికి ప్రణాళిక రూపొందించడానికి వీలవుతుందన్నారు. మాదక ద్రవ్యాల వనిఇయోగం పెరిగితే ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా మారుతోందన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాల గురించి విద్యాలయాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు అలవాటు పడిన వారిని రిహబిలిటేషన్ సైకాలజిస్ట్, ఫ్యామిలి కౌన్సిలింగ్ ద్వారా మార్పు తీసుకొని రావాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణ/ఎస్ వారియర్ మాట్లాడుతూ... సరదా కోసం సిగరేట్‌తో మొదలవుతున్న యువత వ్యసనాలు, మద్యం ఆ తర్వాత మాదక ద్రవ్యాల వరకు వెలుతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని కట్టడి చేయకుంటే భవిష్యత్తులో సమాజంపై తీవ్ర దుష్ప్రబావం చూపుతుందని అన్నారు. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫీయా, చివరకు వారినే ఎజెంట్లుగా మార్చి వ్యాపారాన్ని చాపకింద నీరులా విస్తరింపజేయ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై వారు సామాజిక సంబంధాలను సైతం కోల్పోతున్నారని, తరచూ ఉద్రేకానికి లోనవుతూ, నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అదికారి సిదార్థ్ విక్రమ్‌సింగ్, అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, అదనపు డీసీపీ ఏఎస్‌సీ బోస్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్‌రెడ్డి, ఏసీపీలు ప్రసన్నకుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అప్రమత్తంగా ఉన్నాం..

మొదటి పేజీ తరువాయి

ఎవరు కూడా సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతో విధులు నిర్వర్తించేలా జిల్లా కలెక్టర్‌కు సూచించారు. జిల్లా వ్యాప్తంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యల గురించి జిల్లా కలెక్టర్ వీపీ గౌతంను ఆరా తీస్తూ, యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో రాకపోకలు అంతరాయం ఏర్పడకుండా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పక్కాగా వాస్తవ పరిస్థితిని అంచనా వేయాలని, అనవసరంగా ప్రజలను భయాందోళనలకు గురిచేసేలా వ్యవహరించకూడదని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వరద ప్రభావంతో వ్యాధులు ప్రభలకుండా ముందస్తుగాను అప్రమత్తతో కూడిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పీహెచ్‌సీలలో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా, అన్ని రకాల మందుల నిల్వలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పారిశుధ్యంపై దృష్టి సారిస్తూ ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు సమర్థవంతంగా ప్రజలకు సేవలందించేలా అప్రమత్తం చేయాలన్నారు. కలెక్టరేట్, రెవెన్యూ డివిజనల్, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లకు వర్ష ప్రభావిత ప్రాంతల నుండి ఏదైనా సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సిబ్బందిని సమాయత్తపర్చాలని మంత్రి అధికారులకు హితవు పలికారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తతతో కూడిన చర్యలు సమర్థవంతంగా చేపడుతోందని, మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తమ తమ కార్యస్థానంలోనే ఉంటూ పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ముఖ్యంగా పురాతన కాలం నాటి ఇండ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వారికి భోజన వసతి, ఇతర సదుపాయాలు కల్పించాలని మంత్రి సూచించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు తలెత్తినా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ వంతు జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రభుత్వ సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఎవరైనా ఎక్కడైనా ప్రమాదంలో చిక్కుకుంటే తక్షణమే మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్:7901298265, 9866492029కు సమాచారం అందించాలని సూచించారు.

# సైనికుల స్ఫూర్తితో విశిష్ట సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్





*ఖమ్మం , జూలై 26, ప్రభాతవార్త :*

సైనికుల స్ఫూర్తితో ఎంచుకున్న రంగంలో విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని అమర్ జవాన్ స్మృతి చిహ్నం వద్ద కార్గిల్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన భారత జవాన్లకు కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్గిల్ యుద్ధ విజయం మన దేశ సైన్యం యొక్క విజయం, శౌర్యం కీర్తిక చిహ్నమని అన్నారు. ప్రతికూల వాతావరణంలో మన సైనికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ రక్షణ చేశారన్నారు. సైనిక సంక్షేమ భవన గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభించుకున్నట్లు వచ్చే సంవత్సరం లోగా మొదటి ఫ్లోర్ నిర్మాణం పూర్తి చేసుకొని భవనాన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందన్నారు. అమర్ జవాన్ స్మృతి చిహ్నం పూర్తి చేసుకున్నామన్నారు. అమర సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి పురోగతికి మనమంతా కృషి చేయాలన్నారు. మనమంతా ఇక్కడ భద్రంగా, స్వేచ్ఛగా, సురక్షితంగా ఉన్నామంటే అది సరిహద్దుల్లో సైనికుల వల్లేనని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అమర సైనికుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను సన్మానించారు. పోలీస్ కమీషనర్ విష్ణుఎస్ వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, కల్నల్ యాదవన, స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రాన్సిస్, కార్యదర్శి యుగంధర్, అమర సైనికుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ అదనపు కలెక్టరుగా మదుసూదన్‌నాయక్

## బాధ్యతలు స్వీకరణ

*ఖమ్మం, జూలై 26, ప్రభాతవార్త :*



ఖమ్మం రెవిన్యూ అదనపు కలెక్టరుగా డి మధుసూదన్‌నాయక్ బుధవారం ఉదయం పదవీ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులు, అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్‌గా పనిచేయుచున్న డి మధుసూదన్‌నాయక్‌ని ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

# డీఆర్ఎంకు సన్మానం

*కొత్తగూడెం, జూలై 26 - ప్రభాతవార్త:*

సికింద్రాబాద్ డివిజన్‌కు నూతనంగా డివిజనల్ రైల్వే మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టి భద్రాచలం రోడ్‌కు విచ్చేసిన సందర్భంగా డీఆర్ఎం భరతేష్ కుమార్ జైన్‌ను సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ (బీడీసీఆర్) టీం ఘనంగా సన్మానించారు. అనంతరం కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందించారు.



# ఆయిల్‌పామ్ సాగు ప్రయోజనకరం

## ఆయిల్‌పామ్ సాగు అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



*కరకగూడెం,ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి పంచాయితీలోని కుర్నవల్లి గ్రామంలో తన పోలంలో సాగు చేస్తున్న ఆయిలన పామ్ తోటను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసన సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు రేగా కాంతారావు వ్యవసాయ శాఖ అధికారులు హార్టికల్చర్ అధికారులతో కలిసి ఆయిల్ పామ్ తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పుష్కలంగా సాగునీరు ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు భీమా, పలు రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, ఆయిల్‌ఫామ్ సాగుకు తెలంగాణ ప్రభుత్వం రాయితీలు ప్రొత్సాహం మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయలి వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ పంటసాగు చేయాలని అన్నారు. ఈ పంట సాగు చేయడం వలన ఎకరాకు లక్ష రూపాయాలు ఆదాయం పొంద వచ్చని తెలంగాణ ప్రభుత్వం ఆయిలన పంటసాగుకు మొక్కలు, యాజమాన్యాం బింధు సేధ్య పరికరాల పై ఒక ఎకరానికిన 50 వేల వరకు రాయితీ అందిస్తుందని మార్కెట్లో వంటనూనెల వినియోగం ఎక్కువగా ఉంది. పంటనూనేలను విదేశాల నుండి అక్షకోట్ల రూపాయలకు పైగా కర్చు చేసి దిగుమతి చేసుకోవడం జరుగుతుంది. కనుక వంటనూనేలో స్వయం సంవృద్ధి సాదించుకు డిమాండ్ ఉన్న ఆయిల్‌పామ్ పంటసాగు చేయాలి. స్వయంగా 11 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ మొక్కలను నాటడం జరిగిందన్నారు. మొదట 3 సంవత్సరాలు అంతర పంటులుగా అన్నీరకల కూరగాయలు, అపరాలు, నూనే గింజలు, ఇతర పంటలు సాగు చేసుకోచ్చు. తద్వారా అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. మొక్కలు నాటి వెను వెంటనే ఆదార్‌తో లింక్అయిన రన్నింగ్ బ్యాంకు ఖాతాకు ఎకరాకు రూపాయలు 4200 నాలు సంవత్సరాల వరకు జమ చేయబడుతుందని కనుక జిల్లా రైతాంగం ఆయిల్‌పామ్‌పంట సాగుకు మొగ్గు చూపి ప్రబుత్వం ఇచ్చిన రాయితీలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వ్యవసాయ సహాయ సంచాలకులు తాతారావు, ఆయిల్ఫ ఎడ్ డివిజనలన అధికారి ఆకుల బాలకృష్ణ, జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖఅధికారి జిలుగు మరియన్న, ఉద్యాన అధికారి ఆర్ శాంతి ప్రియ, ఆయిల్ ఫెడ్ అధికారులు త్రిడీ పాల్గొన్నారు.




# మృతదేహంలో ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన

*ఖమ్మం , జూలై 26, ప్రభాతవార్త :*



ఓ డాక్టర్ నిర్వాహకంతో ఓ నిండు ప్రాణం గాలిలో కలిసిపోయింది. వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడాల్సిన వైద్యుడు తన నిర్లక్ష్య వైద్యానికి ఓ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న ఓ వ్యక్తి ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. ఈ ఘటన ఖమ్మం నగరంలోని చోటుచేసుకుంది. మృతదేహంలో బంధువులు ఆస్పత్రి ఎదుట ఉంచి బుధవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన రేపాల వీరయ్య (45) అనే పేషెంట్ అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం మయూరి సెంటర్‌లోని శ్రీ వెంకటేశ్వర ఆస్పత్రికి వచ్చి డాక్టర్‌ను సంప్రదించి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గుండె సంబందిత సమస్యతో బాదపడుతున్న బాధితునికి స్టంట్ అవసరమని వైద్యుడు సూచించాడని, అందుకు అవసరమైన డబ్బులు సమకూర్చుకోవాలని డాక్టర్ చెప్పాడని మృతిని బంధువులు తెలిపారు. అనంతరం ఆరోగ్యశ్రీ ద్వారా స్టంట్ వేశారని, స్టంట్ వేసిన 3రోజులకే తీవ్రగుండె నొప్పి రావడంతో అదే ఆస్పత్రికి వస్తే డాక్టర్ స్టంట్ ఫెయిల్ అయిందని రూ. 6లోలు అవసరమైవుతుందని డాక్టర్ తెలిపారని మృతుని బంధువులు ఆరోపించారు. తీవ్ర గుండెనొప్పితో బాధపడుతుంటే స్టంట్ ఫెయిల్ అయిన విషయాన్ని నేరుగా పేషెంట్‌కు చెప్పడంతోనే, పేషెంట్ తీవ్ర ఆందోళకు గురై మృతి చెందడానికి డాక్టర్ కారణమయ్యాడని మృతిని బంధువులు ఆరోపించారు. వేరే ఆస్పత్రికి వెళ్ళి వైద్యం చేయించిన పలితం లేకుండా పోయిందని బంధువులు ఆవేదన వెల్లిబుచ్చారు. మృతదేహాన్ని తరలించి ఆస్పత్రి ఎదుట మృతుని బంధువులు తీవ్రరస్థాయిలో ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆస్పత్రి వద్దకు చేరుకొని ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఆస్పత్రి వర్గాలు మృతిని బంధువులతో జరిపిన చర్చలు సఫలం కావడంతో మృతుని బంధువులు ఆందోళన విరమించారు.

# వాన జోరు..జనం బేజారు

## వాగులను తలపిస్తున్న ప్రధాన రహదారులు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

వారం రోజులుగా జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు పడుతండగా..రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల ధాటికి వాగులు పొంగిపొర్లడంతో పాటు మండలంలో మండలంలోని పలు చేరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. లోలెవల్ చప్టాలపై నుంచి నీరు ప్రవహిస్తున్న కారణంగా పలు గ్రామాలకు రాక పోకలు నిలిచి పోయాయి. సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండంతో గ్రామాల్లో జన జీవనం స్థంబించింది. కరకగూడెంలో పలు చెరువులు అలుగుపారుతున్నాయి. బారీ వార్షాలతో పలు ఇళ్లలో నీరుచేరి, గోడలు కూలి పడ్డాయి. పెద్దవాగు రాళ్లవాగు బూడిదవాగులు పొంగి పొర్లుతున్నాయి, వాగులను తలపిస్తున్న ప్రధాన రహదారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉండాలని అధికారులు సూచిస్తున్నారు..






## ముంపు గ్రామాలకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భారీ వర్షాలు, వరదల వల్ల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని గోదావరి ముంపు గ్రామాలలో ఉన్న ప్రజలకు నష్టం వాటిల్ల కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అధికారులను డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ముంపు ప్రాంతాల ప్రజలను అధికారులు ముందస్తు చర్యగా పునరావాస కేంద్రాలకు తరలించాలని, పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని భారీ వర్షాలు, వరదలకు అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని చేపలవేటలకు వెళ్లకుండా, వాగులు వంకల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్, భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య, నాయకులు మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, బత్తుల వెంకటేశ్వర్లు, యలమంచి శ్రీనుబాబు, కొడాలి లోకేష్‌బాబు, మర్మం సమ్మక్క, వాగే ఖాదర్‌బాబు, బొల్లి సత్యనారాయణ, కొమరం చంటి, తదితర నాయకులు పాల్గొన్నారు.



## పోస్టు కార్డు ఉద్యమం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

అర్హులైన జర్నలిస్టులందరికి ఇంటిస్థలాలు కేటాయించాలని పాత్రికేయుల కుటుంబాలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు బీ.వీ.రమణారెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో పాత్రికేయుల పాత్ర ఎనలేనిదని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి పట్టణం వరకు తీసుకెళ్ళడంలో ముందుండి నడిపింది పాత్రికేయులేనని అన్నారు. ఉద్యమ సమయంలో సాక్షాత్తు నేటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావునే జర్నలిస్టుల యొక్క పాత్ర గురించి ఎంతో గొప్పగా చెప్పారని నేడు అదేజర్నలిస్టులపై వివక్షత చూపుతూ ఏ విధమైన న్యాయం చేయడం లేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్, డివిజన్ అధ్యక్షులు తోకల నాగేశ్వరరావు, పోకల శ్రీనివాస్, పిల్లి రాజు, దాసరి క్రాంతి,బోనాల లక్ష్మీనరసింహానాయుడు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన అనిల్

**-అంతర్జాతీయ మహాసభలో**

**అనిల్‌రెడ్డికి అరుదైన అవార్డు**

**-ప్రపంచ దేశాల్లో తెలంగాణకే పెద్దపీట**

*భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:*




థర్డ్ వరల్డ్ కాంగ్రెస్ ఆన్ నేషనల్ ట్రెడిషనల్ మెడిసిన్ మహాసభలు హోలీస్టిక్ మెడిసిన్ రిసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగాయి.



ఈ మహాసభకు ప్రపంచ దేశాల నుండి 600 మంది సాంప్రదాయ వైద్యులు హాజరయ్యారు. హెచ్ఎంఆర్ఎఫ్ డైరెక్టర్ ఆఫ్ జనరలన దీపక్ రౌత్, వరల్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ షేక్ సుభాని, పిహెచ్‌సిసి ఫౌండర్, డైరెక్టర్ ఆఫ్ జనరల్ ప్రొఫెసర్ డాక్టర్ పిఎస్ సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అంతర్జాతీయ సాంప్రదాయ వైద్య మహాసభలకు ముఖ్యఅతిధులుగా ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ అడ్జుడికేటర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఐఏఎస్, నేపాల్ దేశానికి చెందిన డాక్టర్ రామ్ ఆధార్ యాదవ్(హెల్త్ మినిస్ట్రీ), అనంత్ బిరధర్ మినిస్ట్రీ ఆఫ్ ఆయుషి, సిబి లోహ్యా టెక్నికల్ అడ్వైజర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాంప్రదాయ వైద్యంతో ఎటువంటి జబ్బునైనా నయం చేయవచ్చునని, ఇప్పటికే ప్రపంచమంతా సాంప్రదాయ వైద్యం వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఔషద మొక్కల పెంపకం, వాటి గుణాలు రోగి జబ్బుల లక్షణాలు సాంప్రదాయ వైద్యంపై ప్రత్యేక కథనాలు అందించి అనేకమంది రోగులకు అవగాహన కల్పించేలా చేసి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్రం నుండి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డిని నేపాల్ దేశానికి చెందిన డాక్టర్ రామ్ ఆధార్ యాదవ్ చేతుల మీదుగా కోవిద్ పురస్కార్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అనిల్‌రెడ్డి మాట్లాడుతూ.. అనేక దేశాల నుండి వచ్చిన వందల మంది సాంప్రదాయ వైద్యుల మధ్య తెలంగాణ రాష్ట్రం నుండి నన్ను గుర్తించి సత్కరించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ అంతర్జాతీయ సాంప్రదాయ వైద్య మహాసభల్లో ఇండియా, యూకే, బంగ్లాదేశ్, నేపాల్, సింగపూర్, శ్రీలంక, పిలిపియన్స్, కెనడా, ఆస్ట్రేలియా, మలేషియా, ఇండోనేషియా నుండి మహాసభలకు డెలిగేట్స్ పాల్గొన్నారు.

# లక్ష్మీపురం బీసీ హాస్టల్‌లో వైద్య శిబిరం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

పీహెచ్‌సీ ఎంపీ బజంర పరిధిలో గల లక్ష్మీపురం గ్రామం నందు ఎంజే పీటీ బీసీ హాస్టల్ నందు డాక్టర్ ఎం.లక్ష్మీసాహాతి ఆధ్వర్యంలో మంగళవారం నుండి మండలంలో గల అన్ని హాస్టల్స్ నందు వరుసగా హెల్త్ క్యాంపుల నిర్వహణలో భాగంగా లక్ష్మీపురం బీసీ హాస్టల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. క్యాంపు నందు 53 మంది పిల్లలను పరీక్షించి, 3 రక్తపూతలను సేకరించడం జరిగింది. చిన్న చి5న్న స్వస్థలకు చిక్సిత అందించడం జరిగింది. తదుపరి వ్యక్తిగత



పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత, ఎండీఎం, కాచిచల్లర్చిన నీటిని వాడమని సలహా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఎం.సత్యవతి, హెచ్ఈఓ బి.రవి, హెచ్‌వీ సడాల దేవి, ఏఎన్ఎం రోశమ్మ, ఆశాలు, ప్రిన్సిపాల్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపైకి వరద నీరు

**-దుమ్ముగూడెం మండలంలో**

**కురిసిన భారీ వర్షం**

**-గంగోలు, బుర్రవేముల మధ్య**

**రహదారిపైకి చేరిన వరద నీరు**

**-పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద**

**పెరుగుతున్న గోదావరి నీటి మట్టం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలో గల రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గంగోలు చెరువుకు భారీగా వర్షపు నీరు చేరడంతో చెరువు అలుగు పోసుకుని భద్రాచలం -చర్ల ప్రధాన రహదారి గంగోలు, బుర్రవేముల గ్రామాలమధ్య రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో ఆ రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోవడంతో చర్ల వైపు నుండి వచ్చే వాహనాలను దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది భద్రాచలం వెళ్ళే వాహనాలను ములకపాడు నుండి మారాయిగూడెం మీదుగా దారి మళ్ళించారు. గంగోలు, బుర్రవేముల వద్ద రోడ్డుపై చేరిన నీటిపై వాహనాలు వెళ్ళకుండా పోలీసు పహారాను ఏర్పాటు చేశారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలో భారీ వర్షపాతం నమోదైంది. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న తాటివారిగూడెం గ్రామానికి సమీపంలో చిన్నగుబ్బలమంగి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరింది. దీంతో ప్రాజెక్టు అలుగు పోసుకుని భారీగా వరద నీరు లోతట్టు ప్రాంతాలకు వెళ్ళింది. అలాగే మండలంలోని అనేక చెరువులు పూర్తిస్థాయిలో నిండి అలుగుపోసుకున్నాయి. పంట పొలాల్లో భారీగా వర్షపు నీరు చేరడంతో వరి పొలాల్లో నీరు నిండి గడ్లపై ప్రవహిస్తుంది. బుధవారం భారీ వర్షానికి ప్రజాజీవనం స్థంభించింది.

**-అప్రమత్తం చేస్తున్న అధికారులు**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండడంతో దుమ్ముగూడెం మండల అదికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. గోదావరి నదిలో నీటిమట్టం అంతకుఅంతకు పెరుగుతుండడంతో నదీ పరివాహక గ్రామాలైన సున్నంబట్టి, కాశీనగరం గ్రామస్తులను అధికారులు అప్రమత్తం చేశారు. దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్, ఎంపీడీవో జీ.ముత్యాలరావులు సున్నంబట్టి గ్రామంలోనే ఉండి సున్నంబట్టి గ్రామప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ట్రాక్టర్‌లను ఏర్పాటు చేశారు. వరద ఉధృతి పెరుగుతున్నందున ముంపు గ్రామాలు పునరావాసానికి తరలి వెళ్ళాలని గ్రామాలలో పర్యటించి ప్రజలకు వివరించారు. పునరావాస కేంద్రాల వద్ద వరద బాధిత కుటుంబాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వారు ప్రజలకు తెలిపారు.

**-పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద పెరుగుతున్న గోదావరి**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు తాలిపేరు ప్రాజెక్టు ద్వారా గోదావరిలోకి అధికారులు నీటిని విడుదల చేయడంతో పర్ణశాల, దుమ్ముగూడెం గ్రామాల వద్ద గోదావరి నీటి మట్టం పెరిగింది. పర్ణశాలలో గోదావరి పుష్కరఘాట్‌లను తాకుతూ ఉధృతంగాప్రవహిస్తుంది. దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద బుధవారం సాయంత్రం 6 గంటలకు 22.4 అడుగులకు గోదావరి నీటిమట్టం చేరింది. భారీ వర్షాలు, వరదల పట్ల ప్రజలు అప్రతమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులలోనే బయటకు రావాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఎడతెరపిలేని వానతో చెరువులకు జలకళ

## -ఉప్పొంగి ప్రవహిస్తున్న వైరా,కట్లేరునదులు-అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు

మధిర,జూలై26(ప్రభాతవార్త)

గడిచిన వారం రోజులుగా చిరుజల్లులతో వాతావరణాన్ని చల్లబరిచిన వరుణుడు రెండురోజులుగా ఎడతెరపిలేకుండా కురిపిస్తున్న వర్షానికి మండలంలోని చెరువులు, వాగులు జలకళను సంతరించుకున్నాయి. మధిర ,ఎర్రుపాలెం మండలాల మీదుగా ప్రవహించే వైరా ఏరు, కట్లేరు నదులు పూర్తిస్థాయి సామర్థ్యంతో ప్రవహిస్తుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.మరో రెండురోజుల పాటు వర్షాలు భారీనుండి అతిభారీగా కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ పేర్కొన్న నేపధ్యంలో అధికారయంత్రాంగం అప్రమత్తమైంది. మండలాల పరిధిలోని పెద్ద చెరువులు, వాగులు, వైరా,కట్లేరు,మున్నేరు పరిసరప్రాంతాలలో రైతాంగాన్ని,లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేసే చర్యలను చేపట్టింది. ఇదిలా ఉండగా, చిలుకూరు,మాటూరు, మాటూరుపేట, వంగవీడు తదితర ప్రాంతాలలో ఎంపిడివో సిలార్‌సాహెబ్, పట్టణంలోని వైరానది పరివాహక ప్రాంతాలలో మున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకలత, కమీషనర్ రమాదేవి,ఎఇ నరేష్‌రెడ్డి, ఇరిగేషన్‌శాఖ యంత్రాంగం పర్యవేక్షణ చేసింది.ఇరిగేషన్ శాఖ అధ్వర్యంలో ప్రత్యేక పర్యవేక్షణను కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా భారీ వర్షాల ముందస్తు సమాచారం నేపధ్యంలో పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో బడులు మూతపడ్డాయి. వర్షాలు కురుస్తుండ డంతో సామాన్యజనజీవనం పూర్తిగా స్తంబించింది. ఇప్పటివరకు ఎటువంటి ప్రమాదాలు, ఆస్తినష్టం జరిగిన సంఘటనలు వెలుగుచూడలేదని, అధికారులు వెల్లడించారు.





**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :** భారీ వర్షాలు పడుతున్న ప్రస్తుత పరిస్థితుల నేపధ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారులు డా.కె.అనిల్‌కుమార్, డా.వెంకటేష్,వృద్ధిల్లు కోరారు. తాగునీటి విషయంలో ప్రత్యేకంగా శ్రద్దవహించాలని, కాచివడపోసిన నీటిని మాత్రమే తాగాలని, పరిసరాలతో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తవడాలని సూచించారు. అనారోగ్య పరిస్థితులు ఏమైనా గుర్తిస్తే తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని వారు కోరారు.

# దళిత ద్రోహి పొంగులేటి .... సబ్బండ వర్గాల ఆశాజ్యోతి సండ్ర

## విలేకరుల సమావేశంలో దళిత ప్రజా ప్రతినిధులు, నాయకులు

సత్తుపల్లి,జూలై 26, (ప్రభాతవార్త):

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దళితుడైనప్పటికీ నియోజకవర్గంలోని కుల మతాలకు అతీయుతంగా అభివృద్ధి చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి దాతగా ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని, దళిత ప్రజా ప్రతినిధులు, దళిత నాయకులు అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేంసూరు ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, ఎంపిటీసీ కె. నిర్మల భారతి ప్రకాష్, సర్పంచ్ తడికమళ్ల మంగమ్మ విజయ్‌రావు, కౌన్సిలర్‌లు అద్దంకి అనీల్, జి. రఘులు మాట్లాడుతూ మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు కొండూరు సుధాకర్ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యపై చేసిన విమర్శలకు తీవ్ర స్థాయిలో ఖండించారు. నిన్న మొన్నటి వరకు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ నియోజకవర్గ ఎల్లలు తెలియని రాజకీయ ఓనమాలు అంటే తెలియని నీవు ఎమ్మెల్యే సండ్రను దళితుల ద్రోహి అని విమర్శిండాన్ని వారు తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.



ఎమ్మెల్యేగా 15 సంవత్సరాలు పాటు ఈ నియోజకవర్గంలో పదవి అనుభవిస్తూ దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ధ్యేయంగా పని చస్తున్న సండ్రను సీఎం కేసీఆర్ సైతం మెచ్చుకున్నారని, నియోజకవర్గంలో ఎమ్మెల్యే సండ్ర చేసిన అభివృద్ధి ఎక్కడా జరగలేదని, స్వయంగా కేసీఆర్ ఈ మాట అన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ, రైతు బంధు, రైతు భీమా తదితర పథకాలు నియోజకవర్గంలో దళితులకు అత్యధికంగా అందిస్తున్న ఏకైక ఎమ్మెల్యే సండ్ర అని అన్నారు. ఇలాంటి దళిత సీనియర్ అయిన సండ్రను విమర్శిస్తూ వ్యక్తిగత దూషణలకు దిగడం సరైంది కాదని వారు అన్నారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దళితుడైన మట్టా దయానందన్‌ను వెంట తిప్పుకొనిఆయనను పక్కన పెట్టి అన్యాయం చేశాడని దళిత ద్రోహి పొంగులేటి కాదా అని గుర్తు చేశారు. అదే తరహాలో భవిష్యత్‌లో రెండవ వాడివిగా నువ్వు కాబోతున్నావని సుధాకర్‌ను హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగం చేసేటప్పుడు దళితుడైన నీవు ఎంత మంది దళితులకు న్యాయం చేశావు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే సండ్ర ఎంత మంది దళితులకు న్యాయం చేశాడో మేము చర్చకు సిద్దమే నీవు సిద్దమేనా అని సుధాకర్‌కు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, కౌన్సిలర్‌లు అద్దంకి అనీల్, జి. రఘు, కో ఆప్షన్ సభ్యులు తడికమళ్ల ప్రకాష్‌లు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో దళిత నాయకులు రావూరి శ్రీనివాసరావు, నడ్డి ఆనందరావు, మారోజు సురేష్, మేకల నర్సింహారావు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరి అంకం రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

కల్లూరు, జూలై 26, (ప్రభాతవార్త)



కల్లూరు మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన తాళ్ళ శ్రీను (36) పెనుబల్లి మండలం అడవిమల్లేల గ్రామం వద్ద గురుకులం కళాశాలలో చదువుతున్న కుమారైను చూసి తిరుగు ప్రయాణంలో వియం. బంజర్ సెంటర్లోని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదానికి గురై ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారైలున్నారు. పేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల నిమిత్తం ఎంపిపి బీరవల్లి రఘు ఆధ్వర్యంలో గ్రామస్థుల నుండి విరాళాలు సేకరించి అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. ఆదరణ కోల్పోయిన ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని దాతలను కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు. సహాయం చేయదలిచిన వారు 9966451585 నంబర్‌కు ఫోన్ పే లేదా గూగుల్ పే చేసి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి: కూరా శ్రీధర్

లక్ష్మీదేవిపల్లి, జూలై 26 - (ప్రభాతవార్త):



లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఇచ్చిన పర్యావరణ పరిరక్షణ వారం పిలుపులో భాగంగా మూడవ రోజు లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాల క్యాంపస్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం హరితహారం ప్రోగ్రాం ఛైర్మన్ లయన్ కూరా శ్రీధర్ ఆధ్వ ర్యంలో మొక్కలు నాటారు. శ్రీధర్ మాట్లాడుతూ... చదువుకుంటూనే సమాజ సేవలు చేయాలని, కొత్తగూడెం పారిశ్రామిక ప్రాంతంలో వేడి ఉష్ణోగ్రతలతో ప్రజలు ఎండాకాలంలో బయటికి వచ్చి తిరిగే పరిస్థితి లేకుండా పోతున్నందున కనీసం 2 డిగ్రీల ఉష్ణోగ్రతలను తగ్గించు కోవడానికైనా విద్యార్థులు తరచూ ప్రత్యేక దినాల్లో నైనా మొక్కలని నాటాలని, పర్యావరణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ నగేష్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





# ఆత్మహత్యాయత్నం చేసిన మహిళను కాపాడిన రిపోర్టర్

## -తక్షణమే స్పందించిన రెస్క్యూటీం



మధిర,జూలై26(ప్రభాతవార్త)

కుటుంబకలహాలతో విసిగిపోయిన ఓవివాహిత మధిర పట్టణ శివారు రాయపట్నం బ్రిడ్జి వద్ద వైరా నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించిన ఆమెను అప్రమత్తమై రిపోర్టర్ రక్షించిన సంఘటన బుధవారం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం నందిగామ మండలం చందర్లపాడు సమీపగ్రామానికి చెందిన మస్తాన్ అనే వ్యక్తి భార్య జాన్‌బీ(32)కి పదేళ్ళక్రితం వివాహం అయింది.వీరికి ముగ్గురు పిల్లలున్నారు. మాటనత్తిగా ఉండడంతో వివాహం జరిగిన తరువాత నుండి కుటుంబంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. ఈక్రమంలోనే భార్యభర్తల మధ్య కుటుంబ,ఆర్థిక సమస్యల నేపధ్యంలో ఇరువురి మధ్య వివాదం జరిగింది. దీంతో మానసిక ఒత్తిడికి గురైన ఈమె రైలుకిందపడి ఆత్మహత్యచేసుకోవాలన్న ఆలోచనతో మధిరకు చేరుకుంది. కాగా రాయపట్నం బ్రిడ్జి వద్ద వైరానది నీటిప్రవాహం ఎక్కువగా ఉండి ప్రవహిస్తుండడంతో స్థానికులు చూసేందుకు అక్కడకు రావడంతో ఏమిజరుగుతుందోనన్న విషయమై ఆటోలో ఉన్న ఈమె ప్రయాణిస్తున్న ఆటోను దిగింది. కొంతసేపు అక్కడే ఉన్న ఈమె తనను ఎవరు చూడడం లేదని అనుకున్న సమయంలో బ్రిడ్జిపై నుండి దూకేందుకు యత్నించింది. ఈమె పరిస్థితిని అనుమానించడంతో పాటు ఆమెను గమనించిన అక్కడే ఉన్న ఓ న్యూస్‌ఛానల్ రిపోర్టర్ ఈమె ప్రయత్నాన్ని అడ్డుకుని రక్షించాడు. విషయాన్ని అటు పోలీసులకు, ఇటు ఆర్‌కె రెస్క్యూ ఫౌండేషన్‌కు సమాచారం అందించడంతో సదరు మహిళను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈవిషయమై స్పందించిన మధిర పట్టణ ఎస్‌హెచ్‌వో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్ బాధితురాలికి చెందిన భర్త,కుటుంబసభ్యులకు సమాచారం అందించి తక్షణమే స్టేషన్‌కు రావాలని ఆదేశించినట్లు సమాచారం. మహిళలను ఆత్మహత్యాయత్నానుండి కాపాడిన రిపోర్టర్‌తో పాటు రెస్క్యూటీం రామకృష్ణను అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

మధిర,జూలై26(ప్రభాతవార్త)

మధిర పట్టణంలోని పెద్దచెరువుపై రహదారి మరమత్తుల కోసం తీసిన గుంటలో పడి బుధవారం మండల పరిధిలోని సిద్దినేనిగూడెం గ్రామానికి చెందిన షేక్ మదార్‌బీ(55) షేక్‌షఫీ(24),షేక్‌జానీ(35) తీవ్రంగా గాయపడ్డారు. వీరు ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో గుంటలో వర్షపునీరు నిండి ఉంది. ఇటీవలే నిర్మాణం చేసిన రహదారి కావడంతో గుంట ఉంటుందని గుర్తించక ద్విచక్రవాహనాన్ని ముందుకు తీసుకువెళ్లడంతో ఈప్రమాదం జరిగినట్లు బాధితులు తెలిపారు. గాయాల పాలైన క్షతగాత్రులను మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. వీరిలో మదార్‌బీ,షఫీలకు తలకు, ఇతర శరీరబాగాలకు తీవ్రగాయాలు అయ్యాయి. వీరికి అవసరమైన ప్రాథమిక వైద్యం అందించడం జరిగిందని, ఇతర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డా.అనిల్‌కుమార్ తెలిపారు.

# ఎడతెరిపిలేని వర్షాలకు పూరిల్లు నేలమట్టం

అశ్వాపురం,జూలై26,(ప్రభాతవార్త).

గత వారంరోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు బట్టీలగుంపు పంచాయతీలోని బట్టీగూడెం ఎస్సీ కాలనీకి చెందిన ఈనవల్లి కన్నయ్య పూరిల్లు బుధవారం నేలమట్టమయింది.దీంతో వృద్దదంపతులు నిరాశ్రయులైనారు.ఆగకుండా కురుస్తున్న వర్షానికి తల ఎక్కడ దాచుకోవాలో అర్థంకాక కూలిన గుడిసె ముందు వృద్ధ దంపతులు దిగాలు చెందుతున్నారు.




# జీవో 76 ద్వారా ధరఖాస్తు చేసుకున్న వారికి పట్టాల ప్రక్రియ ప్రారంభించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, జూలై 26 - (ప్రభాతవార్త):*



కొత్తగూడెం పట్టణంలో జీవో 76 ద్వారా ధరఖాసునత చేసుకున్న వారి పట్టాల పంపిణీ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న వారి కోసం తీసుకొచ్చిన జీవో 76 ద్వారా ధరఖాస్తు చేసుకొని రోజులు గడుస్తున్నా పట్టాల పంపిణీ ప్రక్రియ నేటికీ ప్రారంభించలేదని విమర్శించారు. కటాఫ్ తేదీ 2020 వరకు పొడిగించడంతో సుమారు రెండు వేల మందికి పైగా ఇంటి పట్టాల కోసం ధరఖాస్తు చేసుకొని డబ్బులు కూడా కట్టారని, ఇప్పటికీ సర్వే కూడా ప్రారంభించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభించి ధరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గందం మల్లికార్జున్‌రావు, సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, జమ్ముల కుమారి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసరాలు పంపిణీ

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 26 - (ప్రభాతవార్త):*



ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా కూలీనాలీ చేసుకొని జీవించే వారు మరింత ఇబ్బందులు పడుతున్నారని గమనించిన వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు 3 క్వింటాళ్ల బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. జిల్లాలోని రామవరం, గాంధీకాలనీ, పెనగడప, బాలికుంట, అయ్యన్నపాలెం, చంద్రుగొండ, బెండాలపాడు, రావికంపాడు, దామరచర్ల గ్రామాల్లో ఉన్న పేద వడ్డెర కులస్తులకు నిత్యావసర వస్తువులు, 3 క్వింటాళ్ల బియ్యం అందించారు. నిరుపేదలను ఆదుకునేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల చందర్‌రావు, తేవర్ల దుర్గారావు, బోడన్ కనకరాజు, కొంచెం వెంకటేష్, గోగుల ప్రేంకుమార్, కుమారస్వామి ఇడగోటి వెంకట రాములు, చెట్టి రాజు, కొంచెంకెసి రాములు, సత్యం, దండుగుల పుల్లారావులు పాల్గొన్నారు.

# సింగరేణిలో చోరీలను అరికట్టేందుకు సెక్యూరిటీ సిబ్బంది చర్యలు తీసుకోవాలి

**- డైరెక్టర్ (పా) బలరాం**

*కొత్తగూడెం, జూలై 26 - (ప్రభాతవార్త):*

సింగరేణి సంస్థలో దొంగతనాలను అరికట్టేందుకు సెక్యూరిటీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని, కంపెనీ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని సింగరేణి డైరెక్టర్ (పా) బలరాం అన్నారు. జీఎం (సెక్యూరిటీ) బీఆర్ దీక్షితులు ఆధ్వర్యంలో అన్ని ఏరియాల సెక్యూరిటీ విభాగాధిపతులతో ఆయన సమీక్షించారు. సింగరేణి క్వార్టర్ల అక్రమ ఆక్రమణకు గురైనవి, ఇతరులకు అద్దె ఇచ్చిన వాటిని సంబంధించిన సర్వే, అన్ని ఏరియాల్లోని మ్యాన్ పవర్ గురించి, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది, వృత్తి నైపుణ్యం, వారి జీతభత్యాలు సకాలంలో చెల్లింపు, సంబంధిత రికార్డుల నిర్వహణ, ఏఐరియాలో మొబైల్ టాస్క్‌ఫోర్స్ టీమ్, ఇంటిలిజెన్స్ సిబ్బంది, పనితీరు తదితర అంశాలపై చర్చించారు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శశిధర్‌రాజు, ఎస్‌వోటు జీఎం సెక్యూరిటీ వేణుమాధవ్, కార్పోరేట్ సీనియర్ సెక్యూరిటీ జాకీర్ హుస్సేన్, అన్ని ఏరియాల సెక్యూరిటీ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన, నాణ్యమైన విద్యాబోధన జరగాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 26 - (ప్రభాతవార్త):*



ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన, నాణ్యమైన విద్యాబోధన జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో విద్య, మైనార్టీ, ఎస్సీ, అభివృద్ధి, గిరిజన, బీసీ సంక్షేమ శాఖల అధికారులతో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ శాఖల పాఠశాలల్లో విద్యాబోధనపై సమీక్షించారు. మండల విద్యాధికారులు క్షేత్రస్థాయిలో అన్ని పాఠశాలలను పరిశీలన చేయాలని, ఎక్కడెక్కడ ఎలాంటి సమస్యలున్నాయో గుర్తించి నివేదికలు అందజేయాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి ప్రభుత్వం గత ఏడాది 246 ప్రాథమిక, 55 ప్రాథమికోన్నత, 67 ఉన్నత పాఠశాలలను మన ఊరు - మనబడి కార్యక్రమంలో ఎంపిక చేసి మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మన ఊరు - మనబడి కార్యక్రమంలో చేపట్టిన 368 పాఠశాలల పురోగతిపై పర్యవేక్షణ ఇంజనీరింగ్ శాఖలు, విద్యాశాఖలో సమీక్షా సమావేశం నిర్వహిస్తానని సమగ్ర నివేదికలు అందజేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ ఏడాది 1 నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మాధ్యమం అమల్లోకి వచ్చినందున ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేసేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డీఈవో సోమశేఖరశర్మ, గురుకుల ఆర్సీవో డీఏడ్ రాజ్, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, బీసీ సంక్షేమాధికారి ఇందిర, బీసీ గురుకుల అధికారి జ్యోతి, ఎస్సీ గురుకుల కో ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

# ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల నుంచి నన్ను ఎవరు దూరం చేయలేరు

**- వనమా వెంకటేశ్వరరావు**

*కొత్తగూడెం, జూలై 26 - (ప్రభాతవార్త):*



ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. ఎన్ని కుట్రలు పన్నినా కొత్తగూడెం ప్రజల నుంచి నన్ను ఎవరు దూరం చేయలేరు... నేను ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల మద్దతుతో ప్రజల ఓట్లతో గెలిచిన వాడినని వనమా వెంకటేశ్వరరావు అన్నారు. నేను ఏమీ రిగ్గింగులు, దొంగ ఓట్లతో గెలువలేదని, అక్రమంగా గెలవలేదని, ప్రజాక్షేత్రంలో ప్రజలతో ఎన్నికైన వాడినని, నేను ఏమీ గాలికి వచ్చిన వాడిని కాదని, వార్డు స్థాయి నుంచి అంచలంచెలుగా 20 సంవత్సరాలుగా సర్పంచ్‌గా, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా అయిన వాడినని, అధికారం, పదవులు నాకు కొత్త ఏమీ కాదని, గెలిచినా ఓడిన కొత్తగూడెం ప్రజల మధ్యనే ఉన్న, ఉంటున్నానని, 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని, నాకు ఈ ఆటుపోట్లు కొత్తేమీకాదని, నా 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో గెలిచినా, ఓడినా ప్రజల మధ్యనే ఉన్నానని, నేను గెలిచిన దగ్గర నుంచి ఇగో రెండు నెలల్లో కోర్టు తీర్పు వస్తదని అన్నారు. కానీ నాపై కుట్రలు చేసిన వాళ్లు నన్ను ఎలాగైనా పదవి నుంచి తప్పించాలని ఉద్దేశంతో నేను గెలిచిన నాలుగున్నర సంవత్సరాలు ఆ పెద్ద మనిషి కోర్టులు చుట్టే తిరిగాడని, అలానే ప్రజల కష్టనష్టాలు వదిలేసి కాలక్షేపం చేశాడని, నేను గెలిచిన దగ్గర నుంచి కొత్తగూడెం నియోజకవర్గానికి వేల కోట్లు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నానని, ఒకవైపు అభివృద్ధి చేస్తూ, ఇంకో వైపు పార్టీ పటిష్టత కోసం తీవ్రంగా కృషి చేశానని అన్నారు. వనమా జీవితం తెరిచిన పుస్తకం అని, వనమా అంటే నిరుపేదల పక్షపాతి, వనమా అంటే కొత్తగూడెం నియోజకవర్గ పక్షపాతిని అన్నారు.

# ఆస్తి, ప్రాణనష్టం జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత: సాబీర్‌పాషా

*కొత్తగూడెం, జూలై 26 - (ప్రభాతవార్త):*



జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎలాంటి ప్రాణ, ఆసినత నష్టం జరిగినా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా స్పష్టం చేశారు. భారీ వర్షాలు కురుస్తున్న పరిస్థితులపై బుధవారం ఆయన స్పందిస్తూ గోదావరి ముంపు నుంచి కాపాడేందుకు భద్రాచలం అభివృద్ధికి విడుదల చేస్తానన్న నిధుల సంగతేంటో సీఎం కేసీఆర్ జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. వరదలతో వందలాది గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని, వేలాది మంది ప్రజలు నిరాశ్రయులవుతున్నారని, ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనే ప్రాంతాల్లో పేదల ఇండ్లు దెబ్బతిని నిరాశ్రయులుగా మారారని, రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీలు దెబ్బతిని ప్రజలు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నాయన్నారు. భద్రాచలం డివిజన్‌తో పాటు, జిల్లా వ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులను ఆదుకోవాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో ఇండ్లు కోల్పోయిన వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇండ్లు దెబ్బతిన్న వారికి తక్షణమే గృహలక్ష్మీ పథకం ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు.

# మండలంలో విస్తారంగా వర్షాలు

**-పొంగుతున్న వాగులు, వంకలు**

**-వరద పరిస్థితిని పరిశీలించిన సీఐ వినయ్‌కుమార్**

**-ముంపు ప్రాంత ప్రజలకు పలు సూచనలు**

*ములకలపల్లి, జూలై 26 (ప్రభాతవార్త) :*



ఏజెన్సీ మండలం ములకలపల్లిలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతుండటంతో మండలంలోని వాగులు, వంకలు, చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండి మత్తడి పారుతున్నాయి. మండలంలోని ముత్యాలంపాడు లోలెవల్ చప్టాపై నుంచి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ ఎస్సై సాయికిషోర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. మండల కేంద్రానికి రావాలంటే ఈ వాగుదాటి రావాల్సి ఉండటంతో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ముత్యాలంపాడు, జిన్నెలగూడెం, రాచన్నగూడెం, రాచన్నపేట, మోటుగూడెం, పాత జిన్నెలగూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఈ గ్రామాల ప్రజలకు జగన్నాధపురం, ములకలపల్లికి బాహ్య సంబంధాలు తెగిపోయాయి. ముత్యాలంపాడు సర్పంచ్ కుంజా నాగమణి, గ్రామపెద్దలు పొమర్తి వెంకటేశ్వర్లు, కల్లూరి కిషోర్, కుంజా రాంబాబుల సహాయంతో సీఐ బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనదారులు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. వాగు ఉధృతిని పరిశీలించిన సీఐ ముంపు ప్రాంత ప్రజలతో మాట్లాడి వరద పరిస్థితి, వర్షాల ప్రభావాన్ని వారికి వివరిస్తూ వరదలతో అప్రమత్తంగా ఉండాలని వారికి పలు సూచనలు చేశారు. ఏ చిన్నవర్షం వచ్చినా వాగులు పొంగడంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతేకాకుండా చాపరాలపల్లి పంచాయతీలోని కుమ్మరిపాడు వాగు పొంగడంతో ఆ వాగులో ఇద్దరు మహిళలు కొట్టుకుపోతుండగా స్థానికులు ఇద్దరిలో ఒకరిని కాపాడి ఒడ్డుకు తీసుకురాగలిగారు. గల్లంతైన మహిళ కుంజా సీతమ్మగా స్థానికులు చెబుతున్నారు.

# కార్యకర్తలు అధైర్యపడొద్దు... వనమాకు అండగా ఉందాం

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల**

*పాల్వంచ, జూలై 26 - ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడవద్దని, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు అండగా ఉందామని డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రవేఖర్‌రావులు అన్నారు. పాత పాల్వంచలో వనమా నివాసంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వందలాది మంది కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు వనమా స్వగృహానికి చేరుకున్నారు. వనమా నివాసంలో కార్యకర్తల సందడి నెలకొంది. ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కొత్వాల మాట్లాడుతూ... వనమా ప్రజల మద్దతుతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ప్రజలు మద్దతు సంపూర్ణంగా వనమాకే ఉందన్నారు. ప్రజాబలం వనమాకే ఉందన్నారు. ప్రజాబలంతో ఎన్నికైన వనమాను ఎదుర్కోలేక సాంకేతికంగా కోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చారన్నారు. దీనిపై హైకోర్టులో అప్పీలు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, పాల్వంచ జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, బీఆర్ఎస్ నాయకులు మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, ఎంఎ రజాక్, మల్లెల శ్రీరాంమూర్తి, గిడ్ల పరంజ్యోతిరావు, ఎండీ రజాక్, కూసన వీరభద్రం, దాసరి నాగేశ్వరరావు, కొత్వాల సత్యనారాయణ, ముత్యాల వీరభద్రం, కొట్టి వెంకటేశ్వర్లు, అచ్చా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## పొంగుతున్న వాగులను పరిశీలించిన డీఎస్పీ రెహమాన్

**- అత్యవసరపనులుంటేనే బయటకు రావాలి**

*జూలూరుపాడు, జూలై 26 - ప్రభాతవార్త:*



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా గత వారం రోజులుగా మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులువంకలు పొంగి పొర్లుతున్నాయని, పొంగుతున్న వాగులను బుధవారం డీఎస్పీ రెహమాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎడతెరిపి లేని వర్షాలకు వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, చెరువుల్లో కూడా అధికంగా నీరు చేరుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలని ఆయన ప్రజలను కోరారు. డీఎస్పీ వెంట జూలూరుపాడు సీఐ శ్రీనివాస్, ఎస్సై బి.పురుషోత్తం, ఎస్‌బీ ఎస్సై నాగేశ్వరరావు, సిబ్బంది రవి, దయానంద్, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురికావొద్దు

**- జాగ్రత్తలు పాటించండి : ట్రాఫిక్ ఎస్సై నరేష్**

*కొత్తగూడెం క్రైం, జూలై 26 - ప్రభాతవార్త:*



గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని రోడ్లన్నీ ఇబ్బందికరంగా మారాయి. ద్విచక్ర వాహనదారులు ఈ వర్షాల్లో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తమను తాము కాపాడుకోవచ్చని ట్రాఫిక్ ఎస్సై నరేష్ కొన్ని సూచనలు చేశారు. కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి హెడ్డాఫీస్ ఏరియా, రామవరం బ్రిడ్జి, పోస్టాఫీస్ సెంటర్, బస్టాండ్ సెంటర్, రైల్వే అండర్ బ్రిడ్జి, రైల్వే స్టేషన్, సూపర్ బజార్, గణేష్ టెంపుల్, మొర్రేడు వాగు బ్రిడ్జి ప్రాంతాల వైపు ప్రయాణం చేసేటప్పుడు రోడ్డు మూలమలుపుల వద్ద జాగ్రత్తలు పాటించాలని ట్రాఫిక్ ఎస్సై నరేష్ సూచించారు. వర్షాలు కురుస్తుండటంతో ద్విచక్ర వాహనదారుల టైర్లు జారి కింద పడే అవకాశం ఉందని, రోడ్లపై ఏర్పడిన గుంతలు నీటితో నిండిపోయి కనబడకుండా ఉండే అవకాశం ఉందని, కావున కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉధృతంగా ప్రవహించే వాగుల వైపు ప్రజలు వెళ్లొద్దు : డీఎస్పీ

*చంద్రుగొండ, జూలై 26 - ప్రభాతవార్త:*

ఎడతెరిపి లేకుండా భారీగా వర్షాలు కురుస్తున్నాయని ఉధృతంగా ప్రవహించే వాగుల వైపు ప్రజలు వెళ్లవద్దని కొత్తగూడెం డీఎస్పీ ఎస్‌కే అబునదల్ రెహమాన్ ప్రజలను సూచించారు. చంద్రుగొండ మండలంలోని పలు గ్రామాల్లో కల్వర్టులపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న వరదనీటిని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాగులు, వంకల్లోకి దిగరాదని అన్నారు. కల్వర్టులపై నుంచి వరదనీరు ప్రవహించే సమయంలో అందులోకి దిగరాదని అన్నారు. వరదనీరు తగ్గాక వెళ్లాలన్నారు. మండలంలోని బాల్యాతండా - పోకలగూడెం, గానుగపాడు అన్నారం తండా, గానుగపాడు, కాకర్ల ప్రాంతాలను ఆయన పరిశీలించారు. వరదనీరు బాగా ప్రవహిస్తుందని చేపలు పట్టేందుకు వెళ్లవద్దన్నారు. కల్వర్టులపై నుంచి వరదనీరు ఉధృతంగా ప్రవహించే వాగుల వద్దకు ప్రజలు లోనికి వెళ్లకుండా అడ్డుగా బారికేడ్లు, తాళ్లు కట్టించాలని స్థానిక ఎస్సై విజయలక్ష్మిని ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలను ఆయన సిబ్బందికి వివరించారు. ఆయనతో పాటు జూలూరుపాడు సీఐ శ్రీనివాస్, చంద్రుగొండ ఎస్సై విజయలక్ష్మి, ఏఎస్సై కృష్ణారావులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల నేపధ్యంలో రైతులు విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

*చుంచుపల్లి, జూలై 26 - ప్రభాతవార్త:*

రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపధ్యంలో చుంచుపల్లి మండల విద్యుత్ శాఖ వినియోగదారులు, రైతులు విద్యుత్ పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ఏఈ నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా సంభవించే ఆస్కారం ఉననందున ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా ఖచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. తడి చేతులతో ఇంట్లో విద్యుత్ పరికరాలను, తీగెలను ముట్టుకోవద్దని, ముఖ్యంగా బట్టలు ఆరేసే దండేలకు విదునయత్ వైర్లు తాకకుండా చూసుకోవాలని అన్నారు. సొంత రిపేర్లు ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని, రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరికి వెళ్లకూడదని, స్టార్టర్ డబ్బాలను నీటిలో తడవకుండా చూసుకోవాలని, పీవీసీ డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: గద్దల రమేష్

*పాల్వంచ, జూలై 26 - ప్రభాతవార్త:*



రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రమాదాల్లో చిక్కుకోకుండా మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ గద్దల రమేష్ కోరారు. ఈ క్రమంలో పిల్లలు విషయంలో తల్లిదండ్రులు పలు జాగ్రత్తలను వహించాలని, వర్షాల్లో బయటకు పోనీయకుండా పిల్లలను ఇంట్లోనే ఉంచాలన్నారు. సమీపంలో కరెంట్ స్తంభాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా వహించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలియపర్చి భారీ వర్షాలకు పిడుగులు పడే అవకాశం ఉన్నదున రైతులు పంట పొలాల్లోకి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలని తెలిపారు. ఆరోగ్యరీత్యా ప్రతీ ఒక్కరూ వేడినీళ్లని తాగాలని సూచించారు. వర్షంలో తడవడం వల్ల జ్వరాలు సంభవిస్తాయన్నారు. ఈ క్రమంలోనే పంచాయతీ కార్మికులు సమ్మెబాట పట్టడం చేత ఎవరి ఇంటి దగ్గర వారు శుభ్రపర్చుకోవాలని చెప్పారు.

## భద్రాచలం ఎమ్మెల్యేకు సన్మానం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 26 - ప్రభాతవార్త:*




2023 కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీలో సభ్యులుగా ఏఐసీసీ, పీసీసీలచే నియించబడ్డ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల అర్జున్‌రావు, వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, గౌరి, కల్యాణి, దేవకి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

*పాల్వంచ క్రైం, జూలై 26 - ప్రభాతవార్త:*




కార్గిల్ విజయ్ దివస్‌ను పాల్వంచ మండలంలోని కిన్నెరసానిలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పాల్వంచ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కిన్నెరసాని గురుకుల కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ హాజరయ్యారు. ముందుగా కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్లను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం డీఎస్పీ వెంకటేష్ మాట్లాడుతూ... కార్గిల్ విజయ్ దివస్ గురించి కేవలం విద్యార్థులే కాక దేశంలోని ప్రతీ ఒకనకరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్గిల్ యుద్ధం భారత సైనిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిందని, భారత సైనికుల ప్రతాపానికి ఆ యుద్ధం నిదర్శనంగా మిగిలిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వినయ్‌కుమార్, రూరల్ ఎస్సై కార్తీక్, కాలేజీ ప్రిన్సిపాల్ రవికుమార్, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



వార్త



# వాన వరద



భద్రాచలంలో మునిగిన గుడిసెలు







మునిగిన అశ్వారావుపేట నుండి వగొడ్డు గూడెం రోడ్డు



16 అడుగులకు చేరుకున్న బేతుపల్లి చెరువు నీటిమట్టం



వరద తీవ్రతను పరిశీలిస్తున్న సిపి ఎ వి రంగనాథ్



ఉధృతంగా ప్రవహిస్తున్న ఖమ్మం మున్నేరు వాగు

పాల్వంచ ముర్రేడువాగుకు జలకల

నీట మునిగిన పాల్వంచ ప్రధాన రహదారి

బంగారు చెలక లక్ష్మీదేవిపల్లి గ్రామాలకు నిలిచిన రవాణా సౌకర్యం

407 అడుగులకు చేరుకున్న పాల్వంచ కిన్నెరసాని డ్యామ్ నీటిమట్టం

పొంగి ప్రవహిస్తున్న చాపరాలపల్లి కుమ్మరిపాడు వాగు..

సత్తుపల్లి ఓసిలో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి




# వణికిస్తున్న భారీ వర్షాలు

**-జనజీవనం అస్తవ్యస్తం**

**కూలిన ఇల్లు**

**-నదులను తలపిస్తున్న రహదారులు**

*మణుగూరు రూరల్,జూలై 26 (ప్రభాతవార్త):*



మండల కేంద్రంలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. వాగులు,వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. బుధవారం కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మణుగూరు ప్రధాన రహదారి సురక్షాబస్టాండ్,సిఎస్‌పి కాటా ప్రాంతాల్లో నదులను తలపిస్తూ.. వరద నీరు పారింది. ప్రయాణికులు,పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే సుందరయ్యనగర్,ఆదర్శనగర్,రాజీవ్‌గాంధీ నగర్,ఐలమ్మ నగర్,శేషగిరినగర్,బాపనకుంట తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు,బురదనీరు ఇండ్లలోకి చేరడంతో అవస్థలు తప్పడం లేదు. అదేవిధంగా వర్షపు నీరు ప్రధాన రహదారుల్లో,కాలనీల్లో మోకాళ్ల లోతుకు పైనే రావడంతో ప్రజలు,ద్విచక్ర వాహనాదారులు, పాదాచారులు చిన్నారులు,వృద్దులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎడతెరపి లేని వర్షానికి మండలంలోని బాపనకుంట ఏరియాలో ఐల వెంకటయ్య ఇల్లు కూలిపోయింది. ఆస్తి నష్ట జరిగినట్లు బాధితులు వాపోయారు. సమితిసింగారం వెంకటపతినగర్ వెళ్లే రహదారిలో బ్రిడ్జి పై నుండి వరద పొంగి ప్రవహిస్తుండటంతో అధికారులు సిఐ.ముత్యం రమేష్,ఎస్సై రాజేష్‌కుమార్‌లు గ్రామస్తులను అప్రమత్తం చేశారు. అంతేకాకుండా తిర్లాపురం-రామానుజవరం ప్రధాన రహదారి పై నుండి వరద పొంగి ప్రవహిస్తుండటంతో అధికారులు ఎపిపి కారం విజయకుమారి, ఎంపిడివో, చంద్రమౌళి,ఎంపివో వెంకటేశ్వర్లు గ్రామస్తులను గ్రామస్తులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల వాసులను పునరావాస కేంద్రాలకు తరలించారు. రానున్న 48 గంటలు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండలని సంబంధిత అధికారులు సూచించారు.

## బాలవెలుగుకు బియ్యం పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 :*



మండలంలోని సంతోష్‌నగర్ గ్రామంలోని బాలవెలుగు పాఠశాలకు మణుగూరు ఏరియా పీకే ఓసీ-4లో ఆపరేటర్‌గా పని చేసే నంబూరి శ్రీనివాస్ తన భార్య వర్ధంతి సందర్భంగా 3 క్వింటాళ్ళ బియ్యం బుధవారం అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ నాసర్ పాషా, అబ్బులు, జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మణుగూరు పీహెచ్‌సీ డాక్టర్ శివకుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 :*



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన బుధవారం బండారిగూడెం సబ్ సెంటర్ నందు నిర్వహించిన హెల్త్ క్యాంపులో పాల్గొని మాట్లాడారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీటి తీసుకోవాలని అన్నారు. అనంతరం మణుగూరు డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన వరద ముంపు ప్రజల కోసం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రంలో హెల్త్ క్యాంపు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చల భారతి, సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, ఉమేష్, శ్రీకాంత్, పుష్ప, అరుణ, హిమ బిందు తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ట్రాన్స్‌పోర్టుకు రైల్వే పూర్తి సహకారం

**-మణుగూరు ఏరియాలో పర్యటించిన డీఆర్‌ఎం భరేష్‌కుమార్ జైన్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నుండి మరింత కోల్ ట్రాన్స్‌పోర్టుకు రైల్వే శాఖ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని డివిజనల్ రైల్వే మేనేజర్ భరేష్‌కుమార్ జైన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పిని సందర్శించి పరిశీలించారు. కేసీహెచ్‌పికి గనుల నుండి వచ్చే బొగ్గు బెల్టు సిస్టమ్ ద్వారా బంకర్‌లో పడటం అక్కడి నుండి రైల్వే వ్యాగన్‌లో అతి తక్కువ సమయంలో లోడ్ అయ్యే అత్యాధునిక సాంకేతిక ప్రక్రియ పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమావేశం అయ్యారు. బొగ్గు నాణ్యతకు పాటిస్తున్న పద్ధతుల గురించి బీటీపీఎస్‌కు రైల్వే మార్గం ద్వారా బొగ్గు రవాణ కోసం నిర్మిస్తున్న ట్రాక్ లైన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్, సీనియర్ డీవోఎం డాక్టర్ సురేష్‌రెడ్డి, సీనియర్ డీఈఎం కోఆర్డినేషన్ కృష్ణారెడ్డి, సీనియర్ డీఈఎస్ సజ్జ భార్గవ్‌కృష్ణ, ప్రియ అగర్వాల్, డి.వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, మధు నాయక్, షబ్బీరుద్దీన్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కురుస్తున్న భారీ వర్షాలకు బొగ్గు ఉత్పత్తికి పూర్తిగా బ్రేక్ పడింది. మణుగూరు ఓసీ, పీకే ఓసీ-4, పీకే ఓసీ-2 గనుల్లోని క్వారీల్లోకి వర్షపు నీరు భారీగా చేరింది. దీంతో కోల్ ఉత్పత్తితోపాటు ఓవర్ బర్డెన్ వెలికితీతకు అంతరాయం ఏర్పడింది. వర్షాల వల్ల రోడ్లన్నీ బురదమయం కావడంతో యంత్రాలు నడిచే పరిస్థితి లేక ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆయా గనుల్లో చేరిన వర్షపు నీరు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పంపుల ద్వారా మోటార్లతో బయటకు తోడేస్తున్నారు. నిల్వ ఉన్న బొగ్గు సరఫరా చేస్తున్నారు. ఏరియాలో 150 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏరియా అధికారులు తెలిపారు.

## పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 :*



మణుగూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వరద బాధిత పునరావాస కేంద్రాన్ని బుధవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని లోతట్టు ప్రాంతాలు వరద ముంపుకు గురయ్యాయని వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ప్రభుత్వం, పార్టీ తరుపున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళ కృషి చేస్తామన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరపిలేని వర్షం

**-పొంగుతున్న వాగులు వంకలు**

*అశ్వాపురం,జూలై26,(ప్రభాతవార్త).*



గత వారంరోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.ఇండ్లలోకి నీరు రావడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు నాన అవస్థలు పడుతున్నారు.బుధవారం ఉదయం నుండి ఆగకుండా వర్షం కురుస్తుండటంతో ప్రజలు ఇంటికే పరిమితమయ్యారు. మరో రెండురోజులు వర్షాలు పడతాయని వాతావరణశాఖ తెలియజేయడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు.మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి వరదల మొదటిప్రమాద హెచ్చరిక జారీచేయడంతో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే పలుగ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.అశ్వాపురం-గొందిగూడెం మధ్యవున్న ఇసుకవాగు పొంగిప్రవహించడంతో గొందిగూడెం, కొత్తూరు, ఎలకలగూడెం, వేములూరు, మనుబోతులగూడెం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.తుమ్మలచెరువు సమీపంలోని లోతువాగు పొంగి ప్రవహిస్తుండటంతో వెంకటాపురం, మామిళ్ళవాయి, రామవరం,భీమవరం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

## తుమ్మలచెరువు నీటిమట్టం 14అడుగులు

*అశ్వాపురం,జూలై26,(ప్రభాతవార్త).*

గత వారంరోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అతిపెద్ద సాగునీటివనరైన తుమ్మలచెరువు నీటిమట్టం బుధవారం మధ్యాహ్నానికి 14అడుగులకు చేరింది.ఆయకట్టుకింద రైతులు వానాకాలం వరినాట్లు ప్రారంభించారు.తుఫాన్ ముగిసేలోగా చెరువు నిండుతుందని ఆయకట్టు రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.తుఫాన్ ప్రభావంతో మండలంలోని కుంటలు,చెరువులు నిండుతాయనే ఆనందం ఒకవైపు గోదావరి వరదలకు లోతట్టు ప్రాంతాల వరినారుమళ్ళు మునిగిపోతాయనే బెంగ మరోవైపు రైతులను వెంటాడుతోంది.



## సోలార్ కార్మికులు సమ్మె చేస్తూ జీఎం కార్యాలయం ముందు ధర్నా

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాలు సీఐటీయూ, ఐఎఫ్‌టీయూల ఆధ్వర్యంలో సోలార్ కార్మికులు బుధవారం విధులు బహిష్కరించి సమ్మెకు దిగారు. అనంతరం జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఇఫ్టూ) రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్ షావలి, సీఐటీయూ ఇల్లెందు నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఏ నబిలు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు ఇస్తున్న వేతనాలు సోలార్ కార్మికులకు ఇవ్వడం లేదన్నారు. సోలార్ ఎలక్ట్రీషియన్ స్కిల్డ్ వేతనం రూ.695 సర్కులర్ ఉండగా రూ.487 చెల్లిస్తున్నారని దీనితో రోజుకు రూ.208 నష్టపోతున్నారని తెలిపారు. సెక్యూరిటీ గార్డుకు సెమీ స్కిల్డ్ వేతనం రోజుకు రూ.577 ఉండగా రూ.498 చెల్లిస్తున్నారని, వారు రూ.169 నష్టపోతున్నారని తెలిపారు. గ్రాస్ కటింగ్, మాడిల్ క్లీనింగ్ చేసే కార్మికులు అన్ స్కిల్డ్ వేతనం రోజుకు రూ.494 ఉండగా, రూ.408 చెల్లిస్తున్నారని, వారు కూడా రోజుకు రూ.86 నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20 మంది కార్మికులు ఉంటే బోనస్







అమలు చేయాలని, ఇది కూడా ఇవ్వడం లేదన్నారు. సింగరేణిలో మాత్రం కాంట్రాక్టు కార్మికులకు పై వేతనం అమలవుతుందని, సోలార్ కార్మికులకు మాత్రమే అందక శ్రమ దోపిడీని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని తెలిపారు. సింగరేణి అధికారులు రూ.లక్షలు తీసుకుంటూ సోలార్ కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. యూనియన్లు ఎన్ని మార్లు వినతి పత్రాలు ఇచ్చినా సింగరేణి యాజమాన్యం నుంచి టెండర్ పొందిన బీహెచ్ఈఎల్ యాజమాన్యం టెండర్ సోలారేస్ కిచ్చి పై వేతనాలు చెల్లిస్తున్నారని దీనితో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ దోపిడీని అరికట్టే వారు లేకపోవడంతో వారి ఇష్టారాజ్యమౌతుందని తెలిపారు. సింగరేణిలో గుర్తింపు పొందిన సంఘం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ సోలార్ కార్మికుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోవడం లేదని, పైగా కార్మికులకు మోసపూరిత మాటలు చెప్పి ఇంకా మోసం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా కనీస వేతనాలు చెల్లించే విధంగా చూడాలని వారు కోరారు. జీతాలు ప్రతీ నెల 7వ తేదీ లోపు ఇవ్వాలని సర్కులర్ జారీ చేసిన అధికారుల పర్యవేక్షణ మాత్రం ఉండక పోవడంతో ఇష్టారాజ్యమైందన్నారు. అనంతరం సీనియర్ సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మూడు సంజీవ్, రాజు, బాలు, ప్రేమ్‌సింగ్, ఉపేందర్, శంకర్, బాలు, హరి, గణేష్, రామకృష్ణ, శ్రీను, అంజి పాల్గొన్నారు.

## ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జనం అతలాకుతలం

- నిండుకుంటున్న చెరువులు, కుంటలు
- పొంగి ప్రవహిస్తున్న వాగులు వర్రెలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :** గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా జోరువాన కుస్తుంది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఇల్లెందు నియోజకవర్గంలో ఒక్క నిమిషం కూడా తెరపి ఇవ్వకుండా జోరుగా వర్షం కురుస్తూనే ఉంది. వర్షంతో నియోజకవర్గంలోని పలు వాగులు, వర్రెలు పొంగి ప్రవహిస్తున్నాయి. చెరువులు, కుంటల్లోకి నీరొచ్చి అలుగులు పడే పరిస్థితికి చేరుతున్నాయి. కిన్నెరసాని వాగు పొంగి ప్రవహిస్తుంది. నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం మొట్లగూడెం సమీపంలో లోలెవెల్ వంతెనను దాటి వేగంగా ప్రవహిస్తుంది. దీనితో ఆళ్లపల్లి మండలం, టేకులపల్లి, కొత్తగూడెం మండలాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కిన్నెరసానికి అటు రాయిపాడు వద్ద, ఇటు మొట్లగూడెం వద్ద రాకపోకలు నిలిచి పోయాయి. ఇదే మార్గంలో సంపత్‌నగర్, అనిశెట్టిపల్లి మార్గమధ్యలోని పుణ్యపువాగు పొంగి ప్రవహిస్తుంది. అక్కడ కూడా మధ్యాహ్నం నుంచి గంటల తరబడి రాకపోకలు నిలిచిపోయినట్లు





తెలిసింది. ఇప్పటికే రామచంద్రునిపేట పంచాయతీ పరిధిలోని పారికలవాగు చెరువు అలుగు పొంగి ప్రవహిస్తుంది. దీనితో ముర్రేడు వాగు ప్రవాహం కూడా పెరిగింది. ఇల్లెందు పట్టణానికి సమీపంలోని తాగునీరందించే ఇల్లెందులపాడుచెరువు కూడా అలుగుపడే స్థాయికి నీటిమట్టం చేరుకుంది. గత వారం రోజులుగా నియోజకవర్గంలోని రైతులు పంట పొలాలకు వెళ్లడమే మానేశారు. ఏకదాటిగా కురుస్తున్న వర్షాలతో ఇంటికే పరిమితం అయ్యారు. మరోవైపు ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. చిన్న చిన్న గ్రామాల మధ్య చిన్న వాగులు పొంగి ప్రవహిస్తుండటంతో అక్కడక్కడ రాకపోకలు నిలిచి పోతున్నాయి. ప్రధాన చెరువుల్లోకి ఇప్పుడిప్పుడే నీరు చేరుకుంటుంది. వర్షంతో జనం అతలాకుతలం అవుతున్నారు. పల్లెలు, పట్టణాలు సహితం జనసందడి లేక బోసిపోయి కనిపిస్తున్నాయి. మిరప నార్లు పోసిన రైతులు మాత్రం లబోదిబోమంటున్నారు. మొలకెత్తిన నారు నిరంతర వర్షాలకు మురిగి పోయి చచ్చిపోతుందని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు చెరువుల్లోకి నీరొస్తుండటంతో వరినార్లు పోసి ఉన్న రైతులు దుక్కులు సిద్ధం చేసుకుంటున్నారు. వర్షం తెరపి ఇవ్వడమే ఆలస్యంగా వరినాట్లు కూడా మొదలు పెట్టే పరిస్థితి ఉంది. ఇల్లెందు పట్టణంలోని బుగ్గవాగు కూడా పొంగి ప్రవహిస్తుంది. పాలక వర్గం ముందస్తు చర్యలతో లోతట్టు ప్రాంతాలు మునగకుండా ఉన్నాయి. అధికారులు మాత్రం ఏమైనా అవాంతరం జరిగితే తక్షణమే సమాచారం ఇవ్వాలంటూ కోరుతున్నారు.

## ఇల్లెందు ఏరియాలో 16వ త్రైపాక్షిక భద్రత సమావేశం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వైసీవోఏ క్లబ్‌లో బుధవారం 16వ త్రైపాక్షిక భద్రత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డీవైడీజీఎంఎస్ భూషణ్ ప్రసాద్ సింగ్, ఆయన బృందం డైరెక్టర్ పీపీ జీ.వెంకటేశ్వరరెడ్డి, ఏరియా జీఎం జాన్ ఆనంద్, సేఫ్టీ జీఎంలు, యూనియన్ ప్రతినిధులు హాజరయ్యారు. జీఎం జాన్ ఆనంద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముందుగా గని ప్రమాదాల ద్వారా మరణించిన ఉద్యోగుల ఆత్మశ్శాంతి కోసం రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం రక్షణ ప్రతిజ్ఞ చేశారు. 15వ త్రైపాక్షిక భద్రత సమావేశంలో ప్రతిపాదించిన తీర్మానాలు అమలైన అంశాలపై సమీక్షించారు. రక్షణ చర్యలు, ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా డీవైడీజీఎంఎస్ భూషణ్ ప్రసాద్‌సింగ్ మాట్లాడుతూ విశ్లేషణలో తెలియజేసిన ప్రతి సమస్య, వాటి పరిష్కారాల గురించి చర్చించారు. కాంట్రాక్టు కార్మికులకు సరైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. రక్షణ చర్యలు చేపట్టిన తర్వాతనే ఉత్పత్తిపై దృష్టి సారించాలని, కార్మిక సంఘం ప్రతినిధులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మిక ఆరోగ్య విషయాలను ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలన్నారు. రక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేస్తూ కార్మికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఇల్లెందు ఏరియాలో ఈ 16వ త్రైపాక్షిక భద్రత సమావేశంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్ని ఏరియాల్లోకంటే ఇల్లెందు ఏరియాకు ప్రత్యేకం ప్రమాద రహిత ఏరియాగా ఉందని, అందుకు కృషి చేసిన అధికారును, సూపర్వైజర్లను, ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇకపై కూడా ఇదే



ఒరవడితో ముందుకు సాగాలని తెలిపారు. సమావేశంలో డైరెక్టర్ మైనింగ్ ఉమేష్ ఎం సవర్కర్, ఎలక్ట్రికల్ ఎస్ ఆనంద్ వాల్, డైరెక్టర్ మెకానికల్ ఎస్‌జి బైసారే, ఇన్స్పెక్టర్ ఆఫ్ మైన్స్ డాక్టర్ జార్జ్ జాన్, డిప్యూటీ డైరెక్టర్ మైనింగ్ కమలేష్‌కుమార్‌వర్మ, సనత్ కుమార్, దిలీప్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఎలక్ట్రికల్ రాజీవ్ హోమ్ ప్రకాష్, గౌరవల్లడ్డ, సింగరేణి డైరెక్టర్ పీపీ జీ.వెంకటేశ్వరరెడ్డి, జీఎం సేఫ్టీ కార్పోరేట్ కె.గురవయ్య, జీఎం సేఫ్టీ కొత్తగూడెం రీజియన్ జె.కుమారస్వామి,యూనియన్ ప్రతినిధులు ఎస్. రంగనాథ్, కె.సారయ్య, లింగాల జగన్నాథం, సిరాజ్ అహ్మద్, సైదులు, శుక్లాల్, ఏరియా అధికారులు పాల్గొన్నారు.




### దళితబంధులో దళారుల దందా..: ముద్రగడ వంశీ



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** ఇల్లెందు నియోజక వర్గంలో దళితబంధు దళారీ బంధుగా మారిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగ వంశీ ఆరోపించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆలు లేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్న చందంలా దళితబంధు పేరుతో ఎన్నికల హడావిడి చేస్తూ దళితులను మోసం చేస్తున్నారని విమర్శించారు. లబ్దిదారులను ఎంపిక చేస్తున్నామని పేరుండాలంటే రూ.2 నుంచి రూ.3 లక్షలు ఇవ్వాల్సిందేనని అధికారపార్టీ నాయకులు బేరసారాలు ఆడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న దళితబంధు పథకం బీఆర్ఎస్లకని నాయకులు తప్ప నిజమైన పేదవాడికి అందడం లేదని వాపోయారు. ముఖ్యంగా ఒకటి అర ఉన్న బయట వ్యక్తులకు ఇస్తున్నారని, దళారుల వ్యవస్థ పూర్తిగా దోచుకునే ప్రయత్నం చేస్తుందని ఒక దళిత బంధువు ఇప్పించినందుకు పెద్ద ఎత్తున డబ్బు గుంజుతున్నారని తెలిపారు. ఒక ఇల్లెందు పట్టణంలోనే కాకుండా ఇల్లెందు నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతుందని దీనిపై పూర్తి అథారిటీ తహసిల్దార్‌కు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యే దృష్టి సారించాలని తమ పార్టీ తరుపున కోరుతున్నామని తెలిపారు. అలా చేయడం వలన నిజమైన లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే దళారి వ్యవస్థను అరికట్టేందుకు దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### రాకపోకలను పున:ప్రారంభించిన అధికారులు



**కల్లూరు, జులై 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తూర్పు లోకారం బ్రిడ్జి వద్ద భారీ వర్షాలకు మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో మంగళవారం నుంచి రాకపోకలకు అంతరాయం కలగటంతో బుధవారం తహశీల్దార్, ఎస్సై, ఎంపిడిఒ, అధికారులు, సర్పంచ్ మట్టి రోడ్డు కొట్టుకుపోయిన ప్రదేశం వద్ద మరమ్మత్తులు చేయించి రాకపోకలను పున:ప్రారంభించారు. అనంతరం అధికారులు తాళ్ళూరు వెంకటాపురం మధ్య వాగుపై వరదను పరిశీలించారు.

### పొంగి పొర్లుతున్న పొన్నెకల్లు బుగ్గవాగు



**కామేపల్లి, జులై 26, ప్రభాతవార్త :** కామేపల్లి మండలం పొన్నెకల్లు, బుగ్గవాగు పొంగి ప్రవహిస్తున్నందున గోవిందాల పొన్నెకల్ వెళ్ళే రోడ్డుని బ్లాక్ చేయడం జరిగిందని తహశీల్దార్ కోట రవికుమార్ బుధవారం రాత్రి తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటికి రావొద్దని ఆయన కోరారు. మత్స్య కార్మికులు చేపల వేటకు వెళ్లొద్దని, రైతులు పొలాలకు వెళ్లొద్దని, పిడుగుపాటల పట్ల తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని కోరారు. బుగ్గవాగును సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఆ రహదారి గుండా ప్రయాణించవద్దని ప్రజలు ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

### ఐక్యంగా ఉద్యమించి హైలెవల్‌బ్రిడ్జిని సాధించుకుందాం

**గార్ల, జులై26 ప్రభాతవార్త:** పాఖాల యేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం మండలంలో ప్రధానసమస్య కావడం యేండ్ల తరబడి రాంపురం, మద్దివంచ పంచాయితీల ప్రజలు అరిగోస పడుతున్నఐక్యంగా ఉద్యమించి బ్రిడ్జి నిర్మాణాన్ని సాధించుకోవాలని పిడివోయు జిల్లా ప్రధానకార్యదర్శి బాణోత్ దేవేందర్ సూచించారు. బుధవారం చెక్‌డ్యాం వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆందోళన చేపట్టారు.

# భారీ వర్షానికి నీట మునిగిన ప్రధాన రహదారి

## పట్టించుకోని అధికారులు

దమ్మపేట ఏజెన్సీ, ప్రభాతవార్త:

ఎడతెరపి లేని వర్షాల కారణంగా దమ్మపేట, పాల్వంచ ప్రధాని రహదారి సమీపంలోగల గాయత్రినగర్ ముంపుకు గురైంది. గత మే నెలలోనే ముంపుకు గురవుతున్న గాయత్రి నగర్ అనే శీర్షికణ వార్త పత్రికలో ప్రచురితమైన సంగతి విధితమే. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో మళ్లీ గాయత్రినగర్‌లో ఇదే పరిస్థతి పునారవృతమైందని ఆ ప్రాంత ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాన్ని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్‌కు తెలిపారు. ప్రతి ఏటా ముంపుతో ఇబ్బందులు పడుతన్నామని, వాహనదారులు, ప్రయానికులు వెళ్లాలన్నా, రాత్రి వేళ్ల ఎవరికినైనా అత్యవసర వైద్యం అవసరమైతే ఇదే మార్గం గుండా ప్రయాణించాల్సి ఉంది. పూర్తి స్థాయిలో




మునిగిన ఈ రహదారి గుండా వెళ్లాలంటే ప్రయాణికులు భయ బ్రాంతులకు గురవుతున్నారు. దీనికి ముఖ్యకారణం సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడమే కారణం. ముంపు సమస్యలు ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోయారు. దిగువ వున్న రాంజీ కుంటకు వెళ్ల కాలువ పూడుకుపోవడంతో దీనికి తోడు చుట్టుపక్కల నివాసాలు, షాపులు ఏర్పడటంతో దిగువకు నీరు వెళ్లే పరిస్థితి లేక గాయత్రినగర్‌లో షాపులు, పశువైద్యశాల, షాదీఖానా, మోడల్ కాలనీ పూర్తిగా నీటముగుతున్నాయని, ఇవన్నీ ప్రధాన రహదారికి మరియు పొలాలకు దగ్గరలో



ఉండటం వల్ల వరదలో విష సర్పాలు కొట్టుకొచ్చి ఇళ్లల్లోకి వస్తున్నాయని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. పిల్లలు, వృద్దులతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం గడుపుతున్నామని అన్నారు. మాకేదైనా జరిగితే ఎవరు సమాధానం చెబుతారని ప్రజా ప్రతినిధులను నిలదీశారు. ఈ మురికి నీరు నిల్వ ఉండటంతో డెంగ్యూ ,మలేరియా, టైఫాయిడ్, తదితర వ్యాధులకు గురవతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు.

పాలకులు మాటలకు, ప్రకటనలకు మాత్రమే పరిమితమవుతున్నారని, మా బాధలు పట్టడం లేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎడతెరపి లేని వర్షం -లోతట్టు ప్రాంతాలు జలమయం







అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో అశ్వారావుపేట మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా వర్షాలు పడుతున్న క్రమంలో పలు గ్రామాల్లో గల చెరువులకు భారీగా వరద నీరు చేరడంతో జలకళ సంతరించుకుంది. వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇదే క్రమంలో అధికారులు ప్రజలకు పలు జాగ్రత్తలు సూచిస్తున్నారు. ఎగువున కురుస్తున్న వర్షాలతో అంకమ్మ చెరువు అలుగు పారుతుండగా మండలంలోని పెదవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుకుంది. వాగొడ్డుగూడెం వద్ద వాగు పొంగి ప్రహిస్తుండగా ఊట్లపల్లి సర్పంచ్ సాధు జ్యోత్స్నబాయి, పాలక వర్గం ఆధ్వర్యంలో అటుగా ప్రయాణీకుల రాకపోకలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వాగుకు రెండు వైపులా కంచె ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డు పెట్టారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్న క్రమంలో పంట పొలాలకు భారీగా వర్షపు నీరు చేరుకుంది. దీంతో పంట మడులు చెరువులను తలపిస్తున్నాయి. అశ్వారావుపేట పట్టణంలో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా కొన్నిచోట్ల రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. పలుచోట్ల అంతర్గతంగా గల మట్టిరోడ్లు బురదమయం కావడంతో ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొంది. భారీ వృక్షాలు నేలకొరిగాయి. మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేస్తుంది. పెదవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు 1మీటర్ ఎత్తుకు చేరుకున్న నేపథ్యంలో అధికారులు 2వ నెంబర్ గేటు ఎత్తి దాదాపు 2749 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

## రహదారుల దిగ్బంధం

### - పొంగి పొర్లుతున్న వాగులు

అన్నపురెడ్డిపల్లి, జూలై 26, ప్రభాతవార్త



అల్పపీడనం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు చెరువులు నిండుకుండలను తలపిస్తూ అలుగులు పారుతున్నాయి. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. బుధవారం డియస్పీఅబ్దుల్ రెహమాన్, తహశీల్దార్ భద్రకాళి వెంకటాపురం రాళ్ళవాగు అలుగును, మర్రిగూడెం వద్దఎదుళ్ళవాగును పరిశీలించారు. అవసరమైతేనే ప్రజలు బయటకు రావాలని, ఉధృతంగా రోడ్లపై నీళ్ళు పారేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రమాద బరితంగా ఉన్న ఎదుళ్ళవాగువద్ద, రాళ్ళవాగు అలుగువద్ద రోడ్లకు ఇరువైపులా కంచెలను ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ మార్గంలో ప్రయాణాలనువాయిదా వేసుకోవాలని కోరారు. వీరి వెంట సి.ఐ శ్రీనివాస్, యస్.ఐ షాహిన, డి.టి. రాంనరేష్ ఉన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

రెవెన్యూ వ్యవస్థలో ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు మద్య వారధిగా పనిచేస్తున్న గ్రామ సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ తెలంగాణా ప్రభుత్వం సోమవారం జివో విడుదలచేయటంతో మండల కేంద్రంలో గ్రామ సహాయకుల ఆధ్వర్యంలో కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సహాయకుల మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కష్టాన్ని చూసి ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, వారికి జీవితాంతం ఋణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సహాయకులు శ్రీవాణి, శ్రీకాంత్, రాంప్రసాద్, మోహన్, లాలు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన తాటి

అశ్వారావుపేట రూరల్, జూలై 26 ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు బుధవారం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి ఇం టింటి ప్రచారం నిర్వ హించారు. మండలంలోని గోపన్నగూడెం, కావిడగుండ్ల, కొత్త కావిడగుండ్ల, చిన్నాపురం, కొత్త కన్నాయిగూడెం గ్రామాల్లో పర్యటించిన తాటి ప్రజలను కలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలను వివరించారు. అందరిని పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు జేష్ట సత్యనారాయణ చౌదరి, సుంకవల్లి వీరభద్రరావు, దాసరి నాగేంద్రరావు, పొట్ట రాజులు, వెంకట స్వామి, రామారావు, రాంబాబు, పోశయ్య, బషీర్, సోమరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అశ్వారావుపేట అర్బన్, జూలై 26 ప్రభాతవార్త:

మండల పరిధిలోని వినాయకపురం 33కెవి ఫీడర్ మరమ్మత్తుల నేపథ్యంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని వినాయకపురం, నారాయణపురం సబ్‌స్టేషన్‌ల పరిధిలో గల గ్రామాలకు గురువారం ఉదయం 8గంటల నుండి మద్యాహ్నం 2గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున వినియోగదారులు గమనించాలని సూచించారు.




## గాయత్రినగర్‌ను సందర్శించిన జెడ్పిటీసీ పైడి



దమ్మపేట ఏజెన్సీ, జూలై 26, ప్రభాతవార్త:

గత కొద్ది రోజులుగా ఎడతెరవి లేకుండా కురుస్తున్న వర్షాలకు పాల్వచ , దమ్మపేట ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న గాయత్రి నగర్ ముంపుకు గురైంది. బుధవారం జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మేనల్లుడు తాటి ప్రదీప్‌లు సందర్శించారు. ఆక్కడి ప్రజలతో వారు మాట్లాడుతూ సమస్యను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన జిపి కార్మికులు

దమ్మపేట, జూలై 26 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ కార్మికుల బుధవారం తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేశారు. గత 21 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిటికి వినతిపత్రం అందజేశారు. జెఎసి నాయకులు గొర్రెపాటి బసవయ్య, పెంకి ప్రభాకర్‌లు మాట్లాడుతూ తాము ఇన్నిరోజులుగా సమ్మెచేస్తున్నా ప్రభుత్వం మా గురించి ఒక్కసారి కూడా ఆలోచించలేదని వాపోయారు. 27న కలెక్టర్‌ను కలిసి మా గోడును విన్నవించుకుంటామని అయినా ప్రభుత్వం స్పందించకపోతే ప్రగతి భవనం ముట్టడించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు, ఈ కార్యక్రమంలో పెరుమల రాంబాబు, మహేష్, సింగ్, ఉదయ్, అన్నవరం, జయలక్ష్మి, నరసమ్మ, సహదేవుడు, నాగేశ్వరరావు, చెన్నారావు పాల్గొన్నారు.

## మణిపూర్ హింసాకాండపై శాంతి ర్యాలీ

అశ్వారావుపేట అర్బన్, జూలై 26 ప్రభాతవార్త:



అశ్వారావుపేట మండల క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో మణిపూర్ హింసాకాండపై నిరసనగా పట్టణంలో బుధవారం శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్స్ ఫెలోషిప్ సంఘాల నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై ప్రధానమంత్రి వెంటనే చొరవ తీసుకొని హింసను ఆపాలని కోరారు.

## పెదవాగు ప్రాజెక్టును పరిశీలించిన అధికారులు, ఎంపిపి



అశ్వారావుపేట రూరల్, జూలై 26 ప్రభాతవార్త:

మండల పరిదిలోని గుమ్మడవల్లి పెదవాగు ప్రాజెక్టును ఇరిగేషన్ ఇఇ సురేష్, డిఇఇ కృష్ణ,ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తిలు బుధవారం పరిశీలించారు.అల్పపడీన ప్రభావంతో గత రెండురోజులుగా వర్షాలు కురుస్తున్న క్రమంలో పెదవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరడంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టు గేటును ఎత్తి దిగువకు విడుదల చేశారు. ఈ క్రమంలో ప్రాజెక్టుకు ఏ మేరకు వరద నీరు చేరుకున్నది, దిగువకు ఎంత నీరు వదులుతున్నది ఇతర అంశాలను వారు పరిశీలించారు. ఎంపిపి శ్రీరామమూర్తి మాట్లాడుతూ మరో రెండు రోజులు భారీ వర్షాలు పడనున్న క్రమంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎదైనా అత్యవసరం అయితే తప్పా బయటకు రావద్దని అన్నారు. విద్యుత్ స్తంబాలను, విద్యుత్ మీటర్‌లకు, తీగలకు దూరంగా ఉండాలని తడి చేతితో రైతులు మోటర్‌లు వేయరాదని, విద్యుత్ పరికరాలు ముట్టకోవద్దని సూచించారు. మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్ళవద్దని ఎంపిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇ కృష్ణ, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న రహదారి గుంతలు

## -పట్టించుకోని ఆర్ అండ్ బి, పంచాయతీ-ఈ నీటికి దారేది..?





**కారేపల్లి, ప్రభాతవార్త, జూలూ 26**

వర్షాకాలం వచ్చిందంటే అస్తవ్యస్తంగా మారిన రహదారులు సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోని ఆర్ అండ్ బి, గ్రామ పంచాయతీల నిర్లక్ష్యం ఈనాడు ప్రజలు పడుతున్న ఇబ్బందులకు కారణాలు అవుతున్నాయి. అధికారులు సందర్శించటం హామీలతోనే కాలం వెళ్లబుచ్చుతున్నారు కానీ సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని అనడానికి తులస్యాతండా , కొత్తతండా రహదారి మార్గాలు చూస్తే అర్థమవుతుంది. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కారేపల్లి -మాదారం రహదారి మార ్గంలో తులస్యాతండా వద్ద బిటి రహదారికి లోతైన గొయ్యి ఏర్పడి వరదనీరు పోక రహదారి పైనే నిలిచి ఉంటుంది. సంవత్సరాలు దాటుతున్నా ఈ మార్గాన్ని మరమ్మత్తులు చేయాలనే ఆలోచన సంబందిత రహదారులు, భవనాలు శాఖకు పట్టినట్లు కనబడుటలేదు. ఇటీవల దీని మరమ్మత్తులకు టెండర్లు పిలిచాం ఎవరూ రావటంలేదనే అదికారుల సమాదానం తప్ప సత్వర చర్యలు తీసుకోకపోవడంతో నేడు వాహనాల రాకపోకలకు తీవ్ర విఘాతం కలుగుతుంది. ప్రస్తుతం కురుస్తున్న బారీ వర్షాలకు వరదనీరు పొంగుతుండటంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. అదేవిధంగా కొత్తతండావద్ద మైన్స్‌కు వెళ్లే రహదారి మార్గంలో లోతైన గుంతలు ఏర్పడి వాహనాలకు ఇబ్బందికరంగా మారుతుంది. ప్రతి నిత ్యం వందలాది మంది విద్యార్థులు మాదారం డోలమైట్ మైనింగ్ స్కూల్‌కు వెళ్తుంటారు. మైన్స్ యాజమాన్యం కూడా పట్టించుకోకపోవడం విచారకరం. మైన్స్ పరిసరాల్లోనే భారీగా ఎర్ర మరం, డోలమైట్ చిప్స్ ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకోవలం లేదు. ఇప్పటికరైనా ఆర్ అండ్ బి శాఖ తులస్యా తండా వద్ద రహదారి మరమ్మత్తులు చేయాలని డోలమైట యాజమాన్యం తాత్కాలకంగా గుంతలు పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఎడతెరిపి లేకుండా భారీ వర్షం

## -మండలంలో అలుగు పడ్డ చెరువులు, కుంటలు-ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎస్ఐ, ప్రజాప్రతినిధులు



**కారేపల్లి, ప్రభాతవార్త, జూలూ 26**

మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. మంగళవారం తెల్లవారుఝామునుండి ఏకదాటిగా భారీ వర్షం కురుస్తూనే ఉంది. దీంతో మండలంలోని ప్రధాన చెరువులు, కుంటలు అలుగులు పడుతున్నాయి. వరుసగా కురుస్తున్న వర్షాలతో మండల పరిదిలోని తొడితలగూడెం చెరువు అలుగు పడటంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. అక్కడ పరిసి ్తతిని కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, స్తానిక సర్పంచ్ బానోతు కుమార్ ,పంచాయతీ కార్యదర్శి ఉమతో నిరంతరం పర్యవేక్షిస్తూ వాహనాలను అలుగుపై నుండి వెళ్లనీయటం లేదు. అలుగు పారుతున్న చెరువుల వద్దకు పొంగిపొర్లుతున్న కల్వర్టు వద్దకు కొంతమంది జల ప్రవాహాన్ని చూడటానికి వెళ్తున్నారని ఇలాంటి సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వెళ్లవద్దని ఎస్ఐ తెలిపారు. అదేవిదంగా పేరుపల్లి-గ్రామాల మద్య బుగ్గవాగు ప్రమాదస్థాయిని మించి వరదనీరు ప్రవహిస్తుంది. పలు పంచాయతీలలో స్థానిక సర్పంచ్‌లు, గ్రామస్తులు చెరువులు,కుంటల వద్ద అప్రమత్తమై తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు కాగా జిల్లా అధికారుల సూచనల మేరకు ఎంపిడివో చంద్రశేఖర్, ఎంఆర్ఓ శ్రీనివాసరావు, నిరంతరం సమాచారం సేకరిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# డంపింగ్‌యార్డ్‌ను తలపిస్తున్న వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాల్వలు

**వైరా,జులై26,ప్రభాతవార్త:**

వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాల్వలు డంపింగ్‌యార్డ్‌ను తలపిస్తున్న పరిస్థితి దాపరించిందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వరనయంలో వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాల్వలు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కాల్వలు మరమ్మత్తులకు నోచుకోక సాగునీరు ముందుకు సాగే అవకాశం లేదని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో చెత్త డంపింగ్ ప్రధాన కాల్వలో వేయడం వలన పశువులు నీరు త్రాగడం వలన జబ్బు బారిన పడేందుకు అవకాశం ఉందని అన్నారు. అనేక గ్రామాల్లో కాల్వలు నీరు ప్రజలు అవసరాలు కోసం వినియోగించడం జరుగుతుందని అన్నారు. వైరా మున్సిపాలిటీ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పంట కాల్వల్లో చెత్త డంపింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పంట కాల్వలు మరమ్మత్తులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం వైరా రిజర్వాయర్ ఎమ్మెల్యే రాములునాయక్, ఇరిగేషన్ డిఈ శ్రీనివాసరావులకు వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాల్వలు మరమ్మత్తులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం, పల్లెబోయిన క్రిష్ణ, పుచ్చకాయల రామయ్య, చిత్తారు మురళి, ఇమ్మడి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రిజర్వాయర్ నీరు విడుదల

**వైరా,జులై26,ప్రభాతవార్త:**

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులతో నీటి విడుదలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదలశాఖ ఈఈ బాబురావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండాల కోటేశ్వరరావు హాజరై మాట్లాడు తూ కెసిఆర్‌నాయకత్వంలో రాష్ట్రంలో రెండు పంటలకు నీరు అందించడం జరుగుతుందని, రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి రైతు రారాజు కావాలనే లక్ష్యంతో కెసిఆర్ ఎంతో ప్రణాళిక రచించి 24 గంటలు ఉచిత కరెంటు, రైతుబంధు అందిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. వైరా రిజర్వాయర్ క్రింద రైతులకు ఇబ్బంది కలగలేదని రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే ఆధ్వరనయంలో ఈ ప్రాజెక్టు క్రింద రైతులు సంతోషంగా ఉంటారని అన్నారు. రైతులందరూ కూడా నీటిపారుదలశా ఖ, వ్యవసాయ శాఖ వారితో సహాయ సహకా రాలు అందిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, జిల్లా సీనియర్ నాయకులు జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మచ్చా నర్సింహారావు, జిల్లా రైతు సంఘం నాయకులు బొంతు రాంబాబు, మండల రైతుబంధు కన్వీనర్ రవీందర్‌రెడ్డి, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి బాబు, మచ్చా బుజ్జి, ఏవో పవన్, డిఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## నామకరణ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నేతలు



**కారేపల్లి, ప్రభాతవార్త, జూలూ 26**

పింగరేణి మండలం పోలంపల్లి మాజీ సర్పంచ్, పిసిసి సభ్యులు దారావత్ భద్రునాయక్ మనవడు జయదీప్ షన్ముఖ్ నాయక్ నామకరణ వేడుకకు బుధవారం వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పిసిసి సభ్యులు దారావత్ రామ్మూర్తినాయక్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాద్యక్షురాలు పగడాల మంజుల పులువురు నేతలు హాజరై చిన్నారిని దీవించారు. ఈ కార్యక్రమాలలో పగడాల మోహనకృష్ణ, లాకావత్ రాజేష్, ఇస్లావత్ రాజేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సిఐగా తిరుపతిరెడ్డి బాధ్యతల స్వీకరణ

**కారేపల్లి, ప్రభాతవార్త, జూలూ 26**




సింగరేణి సిఐగా తిరుపతిరెడ్డి బుదవారం కారేపల్లిలో గల సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సిఐ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లగా తిరుపతిరెడ్డి వచ్చారు. కారేపల్లి ఎస్ఐ పి రామారావు మర్యాద పూర్వకంగా సిఐను కలసి బొకె అందజేసారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా సిఐను కలిసారు.

## మజీద్ నిర్మాణానికి ఆర్థిక సాయం

**వైరా,జులై26,ప్రభాతవార్త:**



కొణిజర్ల మండలం తీగల బంజర గ్రామంలో నూతనంగా మజీద్ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ ముఖ్య అనుచరుడు షేక్ జాని రూ.10వేలు వితరణ చేశాడు. నగదు మొత్తాన్ని బుధవారం మజీద్ కమిటీ అద్యక్షులు షేక్ నాగుల్‌మీరాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోజన్ సాహెబ్, షేక్ సద్దాం, మున్నా పాల్గొన్నారు.

## కిసాన్ ఖేత్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా బాలాజి

**వైరా,జులై26,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రేస్ వైస్ ప్రెసిడెంట్‌గా బానోతు బాలాజి నియమించారు. నియామక పత్రాన్ని సీఎల్పీ నేత భట్టీవిక్రమార్క చేతుల మీదుగా బాలాజికి అందించారు. కిసాన్‌ఖేత్ వైస్ ప్రెసిడెంట్‌గా పదవి ఇచ్చినందుకు సీఎల్పీ నేత భట్టివిక్రమార్కకి, కిసాన్ కాంగ్రేస్ రాష్ట్ర అధ్యక్షులు అవినాష్‌రెడ్డికి బాలాజినాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అలుగు పారుతున్న వైరా రిజర్వాయర్

**వైరా, జులై 26, ప్రభాతవార్త:** వైరా రిజర్వాయర్ జలకళ సంతరించుకుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వైరా రిజర్వాయర్‌లోకి భారీగా పై నుండి నీటి వరద రావడంతో రిజర్వాయర్ అలుగులు పొంగిపొర్లుతున్నాయి. రిజర్వాయర్ నిండుకుండలా ఉండటంతో ప్రజలు వర్షం లెక్కచేయకుండా చూడటానికి పోయారు.

# స్వచ్ఛ పురస్కార్ అవార్డులు ఎలా వస్తున్నాయి...?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కార్మిక సంఘాల నాయకులు

*తల్లాడ, జులై 26, ప్రభాతవార్త*



గ్రామ పంచాయితీలకు స్వచ్ఛభారత్ అవార్డులు అధికారుల వలన వచ్చాయా..? పారిశుద్ధ్య కార్మికుల వలన వచ్చాయా..? అని ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. యూనస్, మండల ఐఎన్‌టీయూసి అధ్యక్షుడు చిత్తలూరి రమేష్‌లు ప్రశ్నించారు. బుధవారం గ్రామ పంచాయితీ కార్మికులు 21 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తుండగా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం కార్మికులకు మిట్టపల్లి రైస్ మిల్లర్లు అన్నదానం ఏర్పాటు చేయగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పాలకులు ప్రభుత్వానికి స్వచ్ఛపురస్కార్ అవార్డులు వచ్చాయని గొప్పలు చెప్పుకుంటూ అవి ఎవరి శ్రమ ద్వారా వచ్చాయో ఒక్కసారైన గ్రహించారా అని వారు ప్రశ్నించారు. పంచాయితీ కార్మికులు కరోనా సమయం నుండి ప్రస్తుతం వర్షాకాలంలో చెత్త తొలగించడంతో పాటు డ్రైన్లలో పూడికలు తీసి, వారి శ్రమ ద్వారా పంచాయితీలను అభివృద్ధి చేస్తున్న తరుణంలో ప్రభుత్వం వారి శ్రమకు తగిన పారితోషికం ఇవ్వాలని, 21 రోజుల నుండి ఆందోళన చేసినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేకపోవడం దురదృష్టకరమని వాపోయారు. ప్రస్తుతం మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుండగా పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ సందర్భంగా నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికులకు వెంకటాద్రి, సింగు నర్సింహారావు, గాదె లక్ష్మీనారాయణ, శివరామకృష్ణ, నరేంద్ర తదితరులు సంఘీభావం తెలపగా, కార్యక్రమంలో ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, నరసింహారావు, అచ్చారావు, మండల అధ్యక్షుడు సంగసాని శ్రీహరి, కృష్ణారెడ్డి, దురిశేటి కృష్ణ, రామకృష్ణ, ఎన్. నరసింహారావు, కోట మురళి, మల్లిక, బిక్షం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బేతుపల్లికి చెరువుకు పూర్తి స్థాయిలో చేరిన నీరు

*సత్తుపల్లి, జూలై 26, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలం, బేతుపల్లి చెరువుకు గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పూర్తి స్థాయిలో నీటి మట్టం చేరుకుంది. ఈ చెరువు నీటి సామర్థ్యం 16 అడుగులకు గాను, బుధవారం నాటికి పై నుంచి వరద తీవ్రస్థాయిలో రావడంతో 17. అడుగులకు చేరుకున్నట్లు నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంగా ఎగువ ప్రాంతాల నుండి మల్లెపూలవాగు, ఇతర ప్రాంతాల చెరువుల నుండి 4, 320 క్యూసెక్కుల నీరు చేరడం వల్ల ఈ చెరువు 16 అడుగుల సామర్థ్యానికి మించి అదనంగా 1 అడుగు నీరు చేరడంతో ఎన్టీఆర్ వరద కాలువ ద్వారా 500 క్యూసెక్కుల నీటిని విడుదలచేస్తున్నారు. ఈ బేతుపల్లి చెరువు కింద దాదాపు 5 వేల ఎకరాలు భూములలో సాగు చేసే పంటకు రైతులకు సాగునీరందుతుంది. చెరువులోకి నీటి సామర్థ్యం ఎక్కువ రావడంతో వేంసూరు మండలంలోని 48 చెరువులకు మరియు సత్తుపల్లి మండలంలోని 6 చెరువులకు ఇటీవల ఎన్టీఆర్ వరద కాలువ ద్వారా నీటిని



ప్రజా ప్రతినిధులు, ఐబి శాఖ అధికారులు విడుదల చేయడం జరిగింది. ఆయా చెరువులకు పూర్తి స్థాయిలో నీరు చేరుకోవడం జరిగింది. చెరువులోకి నీరు అత్యధికంగా చేరడంతో చెరువుకు పడ్డ అలుగును నీటి పారుదలశాక ఇఇ శ్రీనివాసరెడ్డి, డిఇ మరియన్న, జేఇ వెంకటేశ్వరరావులు పరిశీలించారు.

# ఓసీలలో ఫుల్ ... బొగ్గుకు బ్రేక్

***3 లక్షల టన్నులు బొగ్గుకు అంతరాయం***

***12 లక్షల క్యూ.మి ఓబికి ఆటంకం***

***సత్తుపల్లిలో 300 మి.మీ వర్షపాతం***

*సత్తుపల్లి,జూలై 26, ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలంలోని జేవీఆర్, కిష్టారం ఉపరితల గనులలో వర్షపునీరు ఫుల్‌గా చేరడంతో రోజు వారి తీసే బొగ్గుకు తీవ్ర ఆటకం ఏర్పడింది. గత వారం రోజుల నుండి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంగా కురుస్తున్న వర్షాలకు జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓపెన్ కాస్టులలో 3 లక్షల టన్నుల బొగ్గుకు తీవ్ర అంతరాయం ఏర్పడగా, ఓబి ఓవర్ బర్డెన్ 12 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని వెలికి తీయడానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. గత వారం రోజులలోగా, ఎడతెరప లేకుండా కురుస్తున్న వర్షాలకు సత్తుపల్లిలో 300 మి. మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఈ వర్షాకాలం సీజన్‌లో ఇంత పెద్ద మొత్తంలో వర్షపాతం నమోదు కావడం ఇతే తొలిసారి. సింగరేణి వ్యాప్తంగా



కూడా ఉన్న ఉపరితల గనులలో కన్నా సత్తుపల్లి ఓపెన్ కాస్టు గనుల్లో ఉత్పత్తి అయ్యే బొగ్గు అధికంగా అవుతుంది. ఈ వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా అ త్యధికంగా బొగ్గు వెలికి తీతకు తీవ్ర అంతరాయం కలగడమే కాకండా ఓవర్ బర్డెన్ సైతం అత్యధిక స్థాయిలో మట్టి వెలికితీతకు ఆటంకం ఏర్పడింది. ప్రతి రోజు జేవీఆర్ ఓసీలో 40వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి మరియు ఓబి 1 ల క్షా 40 వేల క్యూ.బి మీటర్ల మట్టి చొప్పున వారం రోజుల పాటు అంతరాయం కలిగింది. అలాగే కిష్టారం



ఓసీలో రోజుకు 7 వేల టన్నుల బొగ్గు వెలికితీస్తుండగా, ఓవర్ బర్డెన్ (ఓబి) 40 వేల క్యూ.బి మీటర్ల మట్టిని వెలికి తీయడంలో వారం రోజుల పాటు అంతరాయం కలిగింది. ఈ వర్షాకాలం సీజన్‌లో సింగరేణి వ్యాప్తంగా ఇలా బొగ్గు, ఓబికి కలిగిన ఆటంకం ఇదే తొలిసారి అని సింగరేణి అధికారులు పేర్కొంటున్నారు. ఓసీల్లో నీరు చేరి రహదారులన్నీ బురదమయం కావడకంతో వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలిచిపోయాయి. ఓసీలో చేరిన నీటిని పైప్‌ల ద్వారా వెలికి తీసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

*సత్తుపల్లి, జూలై 26, ప్రభాతవార్త:*

గత వారం రోజుల నుండి నియోజకవర్గ వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచించారు. ని వారం రోజులనుండి కురుస్తున్న వర్షాల 300 మి.మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు లెక్కలు చెబుతన్నాయి. పలు గ్రామాలలోని చెరువులు నిండి వాగులు పొంగుతున్న దృష్ట్యా పిల్లలు, పెద్దలు, మత్స్యకారులు, రైతలు అటు వైపుగా వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



మేరకు మరో రెండు మూడు రోజుల పాటు వర్షా లు కురుస్తాయని చెబుతున్న దృష్ట్యా అప్ర మ త్తంగాఉండాలని ఎమ్మెల్యేసండ్ర కోరుతున్నారు.

**వీధులను పరిశీలించిన చైర్మన్ :**

తుఫాను ప్రభావంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంగా మున్సిపాలిటీలోని పలు వీధులలో బుధవారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహష్ పరిశీలించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న జోరు వానల మూలంగా లోతట్టు ప్రాంత వీధులలోకి వరద నీరు చేరి ఇబ్బందులు పడుతున్నారని స్వయంగా చైర్మన్



మహేష్ పరిశీలించారు. లో తట్టు ప్రాంతాలలో శిథిలావస్థ ఇళ్లల్లో నివాసముంటున్న ఇళ్లను పరిశీలించి వర్షాలు తగ్గేంత వరకు సురక్షితమైన నివాసాలలో ఉండాలని సూచనలిచ్చారు. అలాగే పట్టణంలోని జవహర్‌నగర్, గాంధీనగర్, విరాఠ్ నగర్, ఎన్టీఆర్ నగర్ పలు వీధులలో ఆయన స్వయంగా పరిశీలించారు. వర్షాలు తగ్గేంత వరకు ప్రజలు ఇళ్లల్లోనుండి అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని చైర్మన్ మహేస్ ప్రజలకు సూచించారు.




## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

*తల్లాడ, జులై 26, ప్రభాతవార్త*



రానున్న 48 గంటల్లో వర్షాలు భారీగా కురిసే అవకాశం ఉన్నందున తల్లాడ మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తల్లాడ ఎస్సై పి. సురేష్ విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నందున తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షానికి పాములు, తేళ్ళు, విష సర్పాలు రోడ్లపైకి వస్తాయని ప్రజలంతా అత్యవసరమైతే తప్పా రోడ్లపైకి రావద్దని సూచించారు. విద్యుత్ స్థంభాలు వర్షపు నీటి వలన షాక్ కొట్టే ప్రమాదం ఉందని అటువంటి వాటిని తాకరాదన్నారు. వాహనదారులు ప్రధాన రహదారులపై నెమ్మదిగా వెళ్ళాలని కోరారు. మండల పరిధిలోని కొత్త వెంకటగిరి, బిల్లుపాడు, వెంగన్నపేట, ముఫ్వా గూడూరు, పాత పినపాక, కేశవాపురం, వెంకటాపురం గ్రామాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతు న్నందున వాటిని దాటే సాహసం చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ప్రతి ఒక్కరు ఈ నిబంధనలు విధిగా పాటించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

### తల్లాడలో 70 మి.మీలకు పైగా వర్షపాతం నమోదు

*తల్లాడ, జులై 26, ప్రభాతవార్త*



తల్లాడ మండలంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బుధవారం సాయంత్రానికి 70 మి.మీకు పైగా వర్షపాతం నమోదై నట్లు అసిస్టెంట్ స్టాటికల్ అధికారి జి. తిరుపతిరావు వెల్లడించారు. దాదాపు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండటంతో పినపాక, వెంకటాపురం గ్రామాల మధ్య వాగు బిల్లుపాడులోని మాచారం డ్యాంలో నీరు వాగులకు చేరటంతో బిల్లుపాడు, కొత్త వెంకటగిరి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచి పోయాయి. పినపాక, వెంకటాపురం గ్రామాల మధ్య వాగులోకి నీరు ఉధృ తంగా రావడంతో పది గ్రామాల ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలి గింది. ఏది ఏమైనా అకాల వర్షాలతో ప్రజలు అతలాకుతల మవుతున్నారు.

### రోడ్డుపై పడిన భారీ వృక్షాలు

*పెనుబల్లి, జులై 26, ప్రభాతవార్త*



గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పెనుబల్లి మండల పరిధిలోని వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. మంగళవారం రాత్రి నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గాను బుధవారం మండల పరిధిలోని అడవిమల్లేల, లంకాసాగర్ గ్రామాల్లో పెద్ద పెద్ద వృక్షాలు గాలి వానకు కూలిపోయి రోడ్లపై అడ్డంగా పడిపోయాయి. దీంతో అడవిమల్లేల సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్ దగ్గరుండి చెట్లను తొలగించే ఏర్పాట్లు చేసి, ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా పునరుద్ధరించారు.

### 14 అడుగులకు చేరుకున్న లంకాసాగర్ ప్రాజెక్టు

*పెనుబల్లి, జులై 26, ప్రభాతవార్త*



గత వారం రోజుల నుండి తీవ్రంగా ముసురు పట్టి, సన్నటి జల్లులతో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానకు, గత రెండు రోజుల నుండి పెనుబల్లి మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు గాను మండల పరిధిలో మధ్య తరహా జలాశయమైన లంకాసాగర్ ప్రాజెక్టుకు 14 అడుగులకు నీరు చేరుకుంది. అలుగుపడేందుకు 16 అడుగులని ఇరిగేషన్ శాఖ అధికారులు చెబుతుండగా బుధవారం రాత్రి నాటికి అలుగు పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అలాగే మండల కేంద్రంలోని రాథోని చెరువులో 9 అడుగుల లోపు నీరు చేరుకుందని, అలుగు పడటానికి 13 అడుగులకు నీరు నిండాల్సి ఉందని అధికారులు వెల్లడించారు.

# ఎడతెరపి లేని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం

**మండలంలో చెరువులు మత్తడి తొక్కుతున్నాయి....**

**పంచాయతీ వర్కర్ల సమ్మెతో పడకేసిన పారిశుద్ధ్యం**

***తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :***

గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని పలు గ్రామాల జనజీవనం అస్తవ్యస్తంగా కాకరవాయి మేకలతండా ఇస్లావత్ తండా, దమ్మాయిగూడెం, తెట్టెలపాడు, తాళ్ళచెరువు, బీరోలు, బచ్చోడు, బచ్చోడు తండా, పైనంపల్లి,



రాజారం, సోలిపురం, జూపెడ, మాదిరిపురం, సుబ్లేడు పలు గ్రామాల్లో ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ



పంచాయితీ వర్కర్ల సమ్మెతో గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది. కనీసం పంచాయితీ సర్పంచులు గాని, కార్యదర్శులు గాని ఏలాంటి సహాయక చర్యలు చేపట్టడం లేదని ప్రజలు పత్రికా విలేకరులతో మొరపెట్టు కుంటున్నారు. మండలంలోని కొక్కిరేణి, పిండిప్రోలు, జల్లేపల్లి పలు గ్రామాల్లో చెరువులు మత్తడి తొక్కుతున్నాయి. పలు గ్రామాల్లో వీధి బజార్లు వర్షపు నీటితో చెరువులను తలపిస్తున్నాయి. గ్రామ పంచాయితీ వర్కర్లు సమ్మెబావట పట్టడం గ్రామాల్లో తడి చెత్త, పొడిచెత్త సేకరించకపోవడం వలన అస్తవ్యస్తంగా గ్రామాలు మారాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సుమారు వారం రోజుల నుండి వర్షాలు కురవడంతో ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు. ఈ సంవత్సరం వర్షాలు మొదట పడకపోవడంతో ఖరీఫన సీజను కొంత ఆలస్యమైన రైతులు పత్తి పంటను అధిక సంఖ్యలో నాటారు. జూలై నెలలో అధిక వర్షాలతో పత్తి చేలు నీట మునిగి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎకరానికి నసుమారు రూ. 30వేలు ఖర్చు పెట్టి పంటలు సాగు చేయగా అదిక వర్షాలతో పత్తి



మొక్కలు ఎ్రబాడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయం

**-డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ, టిపిసిసి మెంబర్ రాయల**



***నేలకొండపల్లి, జూలై 26 ప్రభాతవార్త:***

బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన ఇబ్బందులు పడుతున్న రాజేశ్వరపురం గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ లబ్దిదారులుఎదుర్కొంటున్న సమస్యలను బుధవారం వారు సందర్శించి పరిశీలించారు. జోరుగా కురుస్తున్న వర్షాల వలన తమ ఇళ్ళ చుట్టూ వరద నీటిమయంగా మారటంతో తాము ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ లబ్దిదారులు వారికి వివరించారు. డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అనువైన చోట కాకుండా లోతట్టు ప్రాంతాలలో ఇష్టానుసారంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మించడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు చెప్పారు. వర్షం వరద నీటి వలన ఇళ్ళ లబ్దిదారులు పడుతున్న ఇబ్బందులను ప్రజాప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు దండా సత్యనారాయణ, పుసులూరి శారద, చిట్యాల రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, రెడ్డెబోయిన నవీన్, కుమ్మరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జోరు వానలో కార్మికుల నిరసన




***కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:***

కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట జోరు వానను సైతం లెక్కచేయకుండా గ్రామ పంచాయితీ కార్మికులు 21వ,రోజు బుధవారం దీక్షను నిర్వహించారు.వర్షంలో తడుస్తూ నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఆర్సీని వర్తింపజేయాలని, జీతంను రూ.19,500లకు పెంచాలని డిమాండ్ చేస్తూ నిరవధిక దీక్షలను నిర్వహిస్తున్నారు.కాగా ఈ దీక్ష శిబిరాన్ని సీసీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ సందర్శించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు నరాటి నాగేశ్వరరావు, మేకల మల్లికార్జున్, శీలపాక శేషయ్య,అజ్మీరా రమేష్,సురేష్,హతిరాం, పాషా,రామారావు,శ్రీను,వెంకటేశ్వర్లు తధితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఎడతెరిపి లేకుండా వర్షం

***కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:***

కామేపల్లి మండలంలో బుధవారం రోజంతా ఎడతెరిపి లేకుండా వర్షం





కురిసింది.విరామం లేకుండా కురిసిన వర్షంతో సామాన్య ప్రజాజీవనం అస్తవ్యస్థమైంది.బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వలన సాగునీటి వనరులు చెరువులు, వాగులు మరీంత ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.అలుగులు పడటంతో పొంగి ప్రవహిస్తున్నాయి. పొన్నెకల్లు బుగ్గవాగు కూడా ఉదృతంగా ప్రవహిస్తుంది.పల్లెలో రహదారులు బురదమయంచిత్తడి చిత్తడిగా మారి నడవడానికి వీల్లేకుండా ఉండటంతో ప్రజలు, ప్రయాణీకులు నానా అవస్థలు పడుతున్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గడంతోవినియోగదారులు,ప్రజలు అవస్థలు పడ్డారు.

## నేడు సీజనల్ వ్యాధులపై మండల స్ధాయి సమావేశం

***కామేపల్లి, జూలై 26, ప్రభాతవార్త :***

కామేపల్లి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోతు సునీత అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 2గంటలకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదులపై మండల స్ధాయిలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో గొడుగు వెంకటసత్యనారాయణ బుధవారం తెలిపారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తదితర వ్యాధుల రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలోసర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, సకాలంలో పాల్గొ నాలని వారు కోరారు.

## జులై 26న రిజర్వేషన్ డే ప్రకటించాలి



***కార్పొరేషన్ జూలై 26, ప్రభాతవార్త:***

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జులై 26వ తేదిని రిజర్వేషన్ డేగా ప్రకటించాలని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ప్రజాసంఘాల ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. బుధవారం సంఘం కార్యాలయంలో ఛత్రపతి సాహు మహారాజ్ 121 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాహు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ చత్రపతి సాహు దేశంలో తన సంస్థానంలో 1902లోనే రిజర్వేషన్‌లు ప్రకటించి అమలు చేశారని, అనేక మంది బహుజనులకు ఉద్యోగాలు మొదటిసారిగా కల్పించిన ఘనత చత్రపతి సాహుకే దక్కిందన్నారు. సాహు చూపిన బాటలో అంబేద్కర్ రాజ్యాంగ రచన సమయంలో వెనకబడిన బహుజన అనేకవర్గాలకు రిజర్వేషన్ కల్పించాలని దాన్ని రాజ్యాంగంలో పొందు పరిచారన్నారు. సాహు చూపిన బాటలోనే అనేక మంది రిజర్వేషన్‌లు అమలు చేస్తారన్నారు. మొదటిసారిగా దేశంలో రిజర్వేషన్‌లు అమలు చేసిన చత్రపతి సాహు మహారాజ్ జయంతి జులై 26వ తేదీని ప్రభుత్వాలు స్మరించుకొని రిజర్వేషన్ డే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కోకన్వీనర్ పెరుగు వెంకటరమణ యాదవ్, ఎస్కె మస్తాన్, దాసరి శ్రీనివాస్, గొట్టుముక్కల శ్రీనివాస్, లక్ష్మి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- సిఐ జితేందర్‌రెడ్డి

***నేలకొండపల్లి, జూలై 26 ప్రభాతవార్త:***



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి సిఐ జితేందర్‌రెడ్డి వెల్లడించారు. పాలేరు వాగులో ఉదృతంగా నీరు ప్రవహిస్తుండ టంతో ప్రజలు ఎవ్వరు చేపలు పట్టేందుకు వెళ్ళరాదని ఆయన చెప్పారు. బుధవారం సుర్దేపల్లి ఏటి పై ఉన్న బ్రిడ్జిని, పైనంపల్లి, సదాశివపురం, బైరవునిపల్లి, బుద్దారం, నాచేపల్లి, కొంగర గ్రామాలలోని వాగులను, చెరువులను కూసుంచి సిఐ జితేందర్‌రెడ్డి, నేలకొండపల్లి ఎస్సై బొల్లగాని సతీష్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి సిఐ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ చెరువులు, వాగులలో వర్షం నీరు అధికంగా వస్తుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అటువైపు ఎవ్వరు వెళ్ళ వద్దని ఆయన చెప్పారు. మత స్యకారులు కూడా చేపలు పట్టేందుకు వెళ్ళవద్దని ఆయన చెప్పారు. చిన్నపిల్లలను చెరువులు, వాగుల వద్దకు వెళ్ళకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చెప్పారు.

## శంకర్ కుటుంబానికి బియ్యం వితరణ



***కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త :***

బాసిత్ నగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు జర్పల శంకర్ కుటుంబాన్ని జడ్పీటీసీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమాం నాయక్ బుధవారం పరామర్శించారు.శంకర్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి దశదినకర్మకు 50కేజీల బియ్యంను అందజేశారు.వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారావత్ బాలునాయక్, ఎంపీటీసీ మాలోత్ శంకర్ నాయక్, జర్పుల బావుసింగ్, దారావత్ సంత్య, బానోత్ ఉపేందర్, దారావత్ రాములు, లకావత్ రవి, మాలోత్ రాము, దోరావత్ లక్ష్మణ్, వాంకుడోత్ చిన్న, బానోత్ వీరన్న, బాదావత్ నవీన్, బానోతు బన్నీ, జర్పుల బోడక, గుగులోత్ గోపాల్, మాలోత్ ప్రేమ్‌కుమార్‌నాయక్,ఆలోత్ మోహన్, మాలోత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వరద నిల్వ నీటిని తొలగించిన సర్పంచ్ లూసీ

కామేపల్లి,: ముచ్చర్ల గ్రామ పంచాయితీలో పలుచోట్ల వర్షపు నీరు నిల్వ ఉండి స్దానిక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో స్పందించిన సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ బుధవారం కూలీల సహాయంతో కాల్వలు తీయించి నీరు నిల్వ లేకుండా చేయించారు.దీంతో పాటు విద్యుత్ స్థంబం వంగిపోయి ఉన్నందున సర్పంచ్ సంబంధిత విద్యుత్ శాఖ వారితో మాట్లాడి మరమ్మత్తులు చేయించారు.

# ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలి

## నోడల్ అధికారులకు జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాలు




ఖమ్మం , జూలై 26, ప్రభాతవార్త :
ఎన్నికల విధుల్లో నోడల్ అధికారులు, తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి,వ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఐడీవోసీలోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమావేశమై వారి విధుల సన్నాహాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే సాధారణ ఎన్నికలకు 16 అంశాలపై నోడల్ అధికారుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. మానవ వనరుల, శిక్షణ, రవాణా, ఐటీ, సైబర్ భద్రత, స్వీప్, జిల్లా భద్రత ప్రణాళిక, ఈవీఎం, మోడల్ కోడ్ కండక్ట్, ఖర్చు పర్యవేక్షణ, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్ మీడియా, సమాచార కార్యాచరణ, ఎలక్టోరల్ రోల్స్, ఓటర్ హెల్ప్ లైన్, ఎన్నికల పరిశీలకుల విషయమై నోడల్ అధికారుల నియామకం చేసినట్లు ఆయన అన్నారు. ఎన్నికల నిర్వహణకు సరిపోను సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు. శిక్షణకు ప్రదేశం ఎంపిక చేయాలని, ప్రొజెక్టర్, ఇవిఎం, కావాల్సిన సదుపాయాల కల్పన చేయాలన్నారు. ఈవిఎం, అధికారుల పర్యవేక్షణ బృందాల రవాణాకు కావాల్సిన వాహనాలు సిద్ధపర్చుకోవాలన్నారు. స్వీప్ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలన్నారు. వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత గురించి పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్‌సింగ్, అదనపు కలెక్టర్ డి మదుసూదన్‌నాయక్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి -మణుగూరు మండలం లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 :
వర్షాలు భారీగా కురుస్తున్న నేపథ్యంలో వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలంలో లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలను స్వయంగా సందర్శించి వరద కాలువలను జేసీబీ సహాయంతో తవ్వి వర్షపు నీటిని బయటకు పంపారు. అన్ని గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలను స్వయంగా పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు ఎలాంటి సమస్య వచ్చిన అందుబాటులో ఉండి అండగా నిలబడతానని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -ఏఎస్పీ పరితోష్ పంకజ్

భద్రాచలం ప్రభాతవార్త:




గోదావరి బేసిన్ ఎగువ పరీవాహక ప్రాంతాలల్లో, భద్రాచలం డివిజన్ పరిసర ప్రాంతాలలో వర్షాల కారణంగా, గోదావరి నదికి వరద వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఒక వేళ గోదావరి వరద పెరిగితే లోతట్టు ప్రాంతాల ప్రజలు పోలీసు సిబ్బందికి సహకరించి దగ్గరలోని పునరావాస కేంద్రాలకు వెళ్లవలసిందిగా కోరారు. గోదావరి వరద క్రమేపీ పెరుగుతున్నందున ప్రజలు సందర్శనార్థం కరకట్ట వైపు వెళ్ళటం ప్రమాదకరమని, కావున భద్రాచలం కరకట్ట, రెడ్డి సత్రం వైపు ప్రజలు వెళ్ళ వద్దని కోరారు. రాబోయే 24 గంటలలో భద్రాచలం డివిజన్ పరిసర ప్రాంతాలలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున, జాలరులు, చేపల వేట చేసే వారు గోదావరిలో, నిండుగా ప్రవహిస్తున్న వాగులలో, కుంటలు, చెరువులలోకి చేపల వేటకు వెళ్లవద్దని కోరారు. లో లెవల్ చప్టాల వద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉంటే దాటుటకు ప్రయత్నం చేయవద్దని కోరారు. ఏదైనా సహాయం కావాలంటే డయల్ 100కు ఫోన్ చేయగలరని, పోలీసు శాఖ ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.

## మణిపూర్ ఘటనలు దారుణం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం నగరంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు ఆధ్వర్యంలో మయూరి సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు మణిపూర్‌లో మారణహోమాని వెంటనే ఆపేయాలని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి మణిపూర్ ప్రాంతం మహిళలకు, క్రైస్తవులకు భద్రత కల్పించాలని కోరుతూ నిదాలు చేసుకుంటూ శాంతియుత ర్యాలీ చేయడం జరిగింది. అల్లర్లకు సంబంధించిన బాధితులను వెంటనే శిక్షించి, మణిపూర్ ప్రాంతంలో శాంతి భద్రతలు నెలకొల్పాలని కోరారు. నైతిక బాధితులు ఊహించి రెండు ఇంజన్‌లో సర్కార్ అని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ, అమిషాలు అక్కడ అల్లర్లకు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. మీకు దేశం పట్ల, మహిళల పట్ల చిత్తశుద్ధి, నైతిక విలువలు ఉంటే మణిపూర్ ప్రభుత్వాన్ని వెంటనే రద్దుచేసి తక్షనమే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు పసలపూడి రమేష్, మైనార్టీ ఎస్టి సెల్ అధ్యక్షులు జోషెఫ్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు మారుపాక వృద్వి, టౌన్ బిసి సెల్ అధ్యక్షులు వడకాల ప్రవీణ్, రఘునాథ్ పాలెం మండలం బిసి సెల్ అధ్యక్షులు వెగ్గలం ఇమ్మానుయేలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన నాయకులు సామ్యూల్, విజయరావు, నాగేశ్వరరావు, ప్రభాకర్, శేషయ్య, ఖమ్మం టౌన్ మాల మహానాడు అధ్యక్షులు కొప్పుల రామారావు పాల్గొన్నారు.

## అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు: ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, జూలై 26 - ప్రభాతవార్త:



గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసులకు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల కారణంగా బ్లాక్ అయిన రహదారులను జాగ్రత్తగా దాటాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లరాదని అన్నారు. చెట్లకింద, పాడైన భవనాలు కింద శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ముట్టుకోరాదని, వర్షం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని, పరిమిత వేగంతో నడపాలని అన్నారు. సాధ్యమైనంత వరకు కాచి చల్లార్చిన నీటిని తాగడం వల్ల ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని, అత్యవసరమైతేనే ఇంటి నంచి బయటకు రావాలని అన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా

కొత్తగూడెం, జూలై 26 - ప్రభాతవార్త:



తాలిపేరు ప్రాజెక్టు నుంచి దాదాపు రెండు లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతున్నందున లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు చేరుతుందని ముంపు ప్రాంత గ్రామాలపై యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికార యంత్రాంగాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భద్రాచలం నుంచి చర్ల వెళ్లే రహదారిపైకి సత్యనారాయపురం, ఆర్.కొత్తగూడెం వద్ద రోడ్డుపైకి వరద నీరు చేరినందున రాకపోకలు నియంత్రణ చేయాలని అన్నారు. ప్రజలు రవాణా చేయకుండా బారికేడింగ్ ఏర్పాటుతో పాటు ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎడతెరిపి లేకుండా వర్షం వస్తుందని, ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావొద్దని చెప్పారు. వాగులు పొంగి ప్రవహిస్తున్నందున రైతులు వ్యవసాయ పనులకు వెళ్లవద్దని, ప్రజలు కూడా దాటే ప్రయత్నం చేయకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని చెప్పారు. పశువులను మేతకు బయటికి వదలకుండా ఇంటి పట్టునే ఉంచాలని, వరద చేరిన సందర్భంగా పశువులను ఎత్తైన ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. అత్యవసర సేవలకు ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్లకు కాల్ చేయాలని చెప్పారు. అధికార యంత్రాంగం కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని చెప్పారు.

## పోలీస్ రెస్క్యూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు: ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, జూలై 26 - ప్రభాతవార్త:
గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని వాగులు, నదులు, చెరువులు పొంగుతు న్నాయని, ఎవరైనా వరదల్లో చిక్కుకొని ఆపదలో ఉన్నట్లైతే వెంటనే జిల్లా పోలీస్ రెస్క్యూ కంట్రోల్ రూమ్ నంబర్ 8712682128 నంబర్‌కు ఫోన్ చేసి ఫోటోలు, లొకేషన్ పంపించి పోలీసుల సహాయం పొందవచ్చని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఆపదలో ఉన్న ప్రజల సంరక్షణ కోసం 24/7 జిల్లా పోలీస్ యంత్రాంగం అదుబాటులో ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## ఓట్లు ప్రక్రియపై అవగాహన

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ కేసీఆర్ టవర్స్ నందు బుధవారం ఈవీఎం అండ్ వీవీపీఏటీ ద్వారా ఓటును వేయడం ఎలా అనే దానిపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సుడా చైర్మన్ పాల్గొన్నారు.